RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 || సంచిక : 197 || ఆదిలాబాద్ || బుధవారం, నవంబర్ 26 , 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

- ★ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు
- ★ నేటి నుంచి ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం
- ★ హాజరుకానున్న డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు




హైదరాబాద్ : డిసెంబర్? 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్? రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్? 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతారు.? ఈరోజు నుంచి నవంబర్? 30 వరకు కమాండ్ కంట్రోల్? సెంటర్?లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్?బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. నవంబర్ 25– తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్? నిర్వహణ ఏర్పాట్లు... సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొంటారు. నవంబర్ 26 లాజిస్టిక్స్, ఏర్పాట్లు ఽసీఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు సంబంధిత అధికారులు పాల్గొంటారునవంబర్ 27 మౌలిక వసతులు, అభివృద్ధి సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు హాజరవుతారునవంబర్ 28 విద్య, యువజన సంక్షేమయిసాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారుసాయంత్రం 6 గంటలకు: టూరిజం, టెంపుల్? టూరిజయిమంత్రులు జూపల్లి



కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులు హాజరవుతారునవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలుసాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులు పాల్గొంటారు సాయంత్రం 6 గంటలకు: మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క , మోహమ్మద్ అజరుద్దీన్నవంబర్ 30 ఆరోగ్య రంగయిసీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు హాజరవుతారు

# పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

## అమల్లోకి ఎన్నికల కోడ్

హైదరాబాద్ : పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని మంగళవారం హైదరాబాద్‌లో అత్యవసర మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 4,200 సర్పంచ్‌స్థానాలకు 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. తొలి దశ ఎన్నికలకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తామన్నారు. రెండో దశ ఎన్నికలు 14న, మూడో దశ ఎన్నికలు 17న నిర్వహిస్తామని చెప్పారు. నామినేషన్లకు ఎల్లుండి నుంచే అవకాశం




కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇవాళ్టి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని వెల్లడించారు.

# కోర్ అర్బన్ లో ఉన్న మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు జీహెచ్ఎమ్‌సీలో విలీనం

- ♦ 3 వేల మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు టెండర్లు
- ♦ 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు
- ♦ హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు
- ♦ ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్ : రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు

హైదరాబాద్ : హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇప్పుడున్న ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్.. ఈ రెండు డిస్కమ్‌లతోపాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వచ్చే విధంగా తీర్మానించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లోని సచివాలయంలోని మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు.

### క్యాబినెట్ తీర్మానాలివే...

1) ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట, ఓఆర్ఆర్ ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

2)అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్ లకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

3)రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను కేబినేట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్తు విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ను పరిశీలించింది.

4) పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది.

5)అయిదు ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. 6) సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం




తీసుకుంది. 7) అయిదేళ్ళ కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది 8) రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. 9) రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. 10) ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్ లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. 11) రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. 12) కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 13) కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధిత ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. 14) ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది. 15) రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్ ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. 16) ఎన్టీపీసీ కి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 17) హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరు లో అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. 18) అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జీ.హెచ్.ఎమ్.సీపరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 19) హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకొని.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది. 20) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

21) ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 22) జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం.

# : ఛత్తీస్‌గఢ్‌లో 28 మంది మావోయిస్టుల లొంగుబాటు




చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ నారాయణ్‌పుర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో మాడ్ డివిజన్ కమిటీ సభ్యులు, పీఎల్‌జీఏ, ఏరియా కమిటీ సభ్యులు, మిలటరీ దళం కమాండర్, ఎల్ఓఎస్, జనతం సర్కార్ సభ్యులు ఉన్నారు. దండకారణ్యంలో కీలకంగా వ్యవహరించిన వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు బస్తర్ డివిజన్‌లో 287 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు.

## కాంగ్రెస్ అరాచకాలపై ‘విద్యార్థి రణభేరి’

హైదరాబాద్: కాంగ్రెస్ అరాచకాలపై ‘విద్యార్థి రణభేరి’ మోగించాలని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల సమస్యలపై త్వరలో పోరుబాట పడతామన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. వచ్చే నెల నుంచి నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. సామాజిక మాధ్యమాల వేదికగా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.



“విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. బీసీ డిక్లరేషన్‌లోని హామీలు అమలయ్యే వరకు పోరాడాలి. రూ. 5 లక్షల కోట్ల కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు పాలసీ తీసుకొచ్చారు.



## బెంగాల్‌లో నన్ను టార్గెట్ చేస్తే దేశంలో మీ పునాదులు కదులుతాయ్ : మమతాబెనర్జీ


బన్‌గావ్ : తనతో రాజకీయంగా పోరాడే దమ్ము బీజేపీ కి లేదని, తనను ఓడించడం ఆ పార్టీకి సాధ్యంకాదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్‌లో తనకు సవాల్ విసరాలని చూస్తే దేశవ్యాప్తంగా ఆ పార్టీ పునాదులను కదిలిస్తానని హెచ్చరించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ‘ప్రత్యేక సమగ్ర సవరణ ’ కు వ్యతిరేకంగా బన్‌గావ్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె ప్రసంగించారు. ఎన్నికల సంఘం ఏ మాత్రం నిష్పాక్షికంగా పనిచేయడం లేదని, అది బీజేపీ కమిషన్‌గా మారిందని మమత ఆరోపించారు. ఎస్ఐఆర్ కారణంగానే బీహార్ ఎన్నికల ఫలితాలు ఆ విధంగా వచ్చాయని, అక్కడ బీజేపీ ఆటను ప్రతిపక్షాలు అంచనా వేయలేకపోయాయని అన్నారు. ఒకవేళ అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమైతే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. అంటే.. ‘డబుల్ ఇంజిన్’ సర్కారు రాష్ట్రాల్లో చొరబాటుదారులు ఉన్నట్లు ఆ పార్టీ అంగీకరిస్తోందా? అని ప్రశ్నించారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చినప్పుడు ఈసీ, బీజేపీ సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియను రెండుమూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు. బీజేపీ తనను ఇరుకున పెట్టలేదని, తనతో ఆటలాడొద్దని హెచ్చరించారు.

### భారతీయ సాంస్కృతిక చైతన్యానికి

# అయోధ్య సాక్షిగా నిలిచింది

## కొనియాదిన ప్రధాని నరేంద్ర మోడీ

ఉత్తర ప్రదేశ్ : భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందని అన్నారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రసంగం ప్రారంభించారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి ఇవాళ పూర్ణాహుతి అని.. ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని తెలియజేశారు. ఈ ధర్మధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం అని..సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నం అని ప్రశంసించారు. ఈ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందని, ఈ ధర్మధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుందని అన్నారు. కర్త, కర్మవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెప్తుందని, పేదలు, దు:ఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. ధర్మధ్వజాన్ని దూరం నుంచి చూసినా రాముడిని చూసినంత పుణ్యం వస్తుందని, కోట్లాది మంది రామభక్తుల కల ఇవాళ సాకారమైందని మోడీ పేర్కొన్నారు. రామమందిర నిర్మాణానికి సహకరించిన అందరికి నమస్కరిస్తున్నానని, ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అమోధ్య చెప్తుందని తెలిపారు. రాముడు కులం చూడడు.. భక్తి మాత్రమే చూస్తాడని, ఆ ధర్మ పురుషుడు శ్రీరాముడికి బేధభావాలు ఉండవని అన్నారు. శతాబ్దాల నాటి గాయాలకు ఇవాళ ఉపశమనం లభించిందని, ఐదు శతాబ్దాలుగా ఉన్న సమస్య



పరిష్కారమైందని అన్నారు. ధర్మధ్వజంపై ఉన్న కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మన చుట్టూ కొందరు బానిస భావజాలం ఉన్నవారు ఉన్నారని, బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు అని సూచించారు. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు భారత్ అని.. శతాబ్దాల క్రితమే భారత్ ప్రజాస్వామ్య విధానం ఉందని అన్నారు. తమిళనాడు ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెప్తోందని, భారత్ లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడని గుర్తుచేశారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని.. బానిస భావజాలం ఉన్నవారని చెబుతున్నారని, వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని, అయోధ్య రాముడిని ఇప్పటికే 45 కోట్ల మంది దర్శించుకున్నారని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. అయోధ్యలో రామమందిర శిఖరంపై వైభవంగా రామాలయ ధ్వజారోహణం మోడీ ఎగరవేశారు.

వుదయం



# నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ



దమ్మపేట నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, మహిళలు, సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై వేదికను సందడితో నింపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విచ్చేసి మహిళలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వావలంబనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు వ్యాపారాలు, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి ఈ వడ్డీలేని రుణాలు గొప్ప తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు.మహిళలు చిన్న వ్యాపారాలు, పశుపోషణ, హస్త కళలు, సూక్ష్మ పరిశ్రమల వంటి రంగాల్లో ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని అన్నారు. ''ప్రతి ఇంటి అభివృద్ధి మహిళ చేతుల్లోనే ఉంది. మహిళలు బలపడితే గ్రామాలు బలపడతాయి, రాష్ట్రం బలపడుతుంది'' అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నియోజకవర్గంలో 60కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా శక్తీకరణకు నిదర్శనం అన్నారు. స్థానిక పాలనలో మహిళల పాత్ర పెరిగితే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని, గ్రామ అభివృద్ధి–మహిళా అభివృద్ధి ఒకే దారిలో నడవాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఎన్నికల నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ... ''కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల, రైతుల, మహిళల కోసం పని చేస్తుంది. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి కార్యక్రమం అమలు అవుతోంది'' అని వివరించారు.కార్యక్రమంలో గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు తమకు అందుతున్న వడ్డీలేని రుణాల ద్వారా చిన్న వ్యాపారాలను విస్తరించే దిశగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై సంతోషం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక బలోపేతానికి ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయంటూ పలువురు అభిప్రాయపడ్డారు.అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, దమ్మపేట మండలం అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.కార్యక్రమంలో అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమగ్రంగా చూస్తే... పట్వారిగూడెంలో మహిళా సాధికారత పండుగలా ఈ కార్యక్రమం మారి, గ్రామంలో మహిళల ఉత్సాహాన్ని పెంచింది.

## కాలనీ సమస్యల పైన ఎమ్మెల్యే నాగరాజును కలిసిన జి వి ఎస్ ఆర్ కాలనీవాసులు



హనుమకొండ, నవంబర్ 25 (వుదయం జిల్లా ప్రతినిధి): గుండ్ల సింగారం లోని జి వి ఎస్ ఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కాలనీలోని పలు సమస్యల పైన స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ని కలిసి కాలనీ, పలు సమస్యల పైన సిసి రోడ్స్, డ్రైనేజీ సిస్టం, విద్యుత్ స్తంభాలు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్థానికులంగా స్పందించి తక్షణమే అభివృద్ధి పనులు మొదలు పెడతానని హామీ ఇవ్వడం జరి గింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాజీ జెడ్పిటిసి సింగులాలు,జి వి ఎస్ ఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుక్కల రాజు, ఉపాధ్యక్షులు రుద్రారం ప్రశాంత్, ప్రధాన సలహాదారుడు కుక్కమూడి వంశీ, కోశాధికారి వైనాల యాకయ్య, కమిటీ సభ్య లు మల్లయ్య, పరమాత్మ, కొమురయ్య, సుమన్, దాసరి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ టెస్ట్ కన్వీనర్గా పఠాన్ అహ్మద్ ఖాన్ ఎన్నిక



మధిర,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన మధిర మండల స్థాయి ఉన్నత పాఠశాలల సమావేశంలో టీవీఎం ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు పఠాన్ అహ్మద్ ఖాన్ ను జిల్లా గణిత ఫోరం (టిఎంఎఫ్) ఆధ్వర్యంలో డిసెంబర్ 3న మండల స్థాయిలోప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే గణిత టాలెంట్ టెస్ట్ కు కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని మండల గణిత ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దెందుకూరు గణిత ఉపాధ్యాయులు షేక్ చాంద్ పాషా,జి కిషోర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి, పోటీతత్వం పెంచడానికి ప్రతి సంవత్సరం టీఎంఎఫ్ ఆధ్వర్యంలో మధిర మండల స్థాయిలో నిర్వహించే గణిత ప్రతిభా పాటవ పరీక్షను విజయవంతం చేయాలని చాంద్ పాషా కోరారు.అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పఠాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ డిసెంబర్ 3న మండల జరిగే టాలెంట్ టెస్ట్ ను దిగ్విజయంగా నిర్వహించ డానికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణిత ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర మండల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ దేశ అభివృద్ధికి బాటలు వేసే సంస్కరణలు : బీజేపీ సీనియర్ నాయకులు పులగం తిరుపతి



బెల్లంపల్లి, నవంబర్25 (వుదయం ప్రతినిధి) దేశంలోని కార్మిక చట్టాల చరిత్రలో ఒక గొప్ప సంస్కరణలుగా మోడీ ప్రభుత్వ లేబర్ కోడ్స్ నిలిచాయని మంచిర్యాల జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ పులగం తిరుపతి ప్రశంసించారు. గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు ప్రధాన లేబర్ కోడ్స్ రూపొందించడంతో పారదర్శకత, సమర్థత, కార్మికుల సంక్షేమ దృష్ట్యా తీసుకున్న కీలక నిర్ణయం అన్నారు. మంగళవారం వుదయం ప్రతినిధితో చారవణిలో మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ ద్వారా అందరికి సాంఘిక భద్రత, అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫార్మ్ వర్కర్లు వంటి వర్గాలు కూడా రక్షణగా ఉంటుందన్నారు. వేతనాల్లో పారదర్శకత, సమయానుకూల సవరణలు, కార్మికుల జీవన ప్రమాణం మెరుగుపడే దిశగా మార్పులు చేశారు. మహిళా కార్మికుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని, సురక్షితమైన కార్యాలయ వాతావరణం, గౌరవప్రదమైన పని పరిస్థితులు కల్పించేందుకు నిబంధనలు ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలకు సరళీకృత విధానాలు, పెట్టుబడులు, ఉత్పత్తి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, వృత్తిపరమైన భద్రత , ఆరోగ్యం తదితర అంశాలు ఈ కోడ్ ద్వారా మెరుగైన పద్ధతిలో అమల్లోకి వచ్చిందని అన్నారు. చట్టాలు కాగితం మీద మాత్రమే కాకుండా, కార్మికుల జీవితాలలో మార్పు తెచ్చేలా అమలు కావాలన్నారు. దీని కోసం ఆయా చట్టాల అమలుకు ప్రత్యేక, పటిష్ట యంత్రాంగం ఉండాలని సూచించారు. ఈ సంస్కరణలను రాజకీయ పరంగా కాకుండా, దేశ సామాజిక,ఆర్థిక అభివృద్ధి కోణంలో చూడటం అత్యవసరమని, భవిష్యత్ తరాలకు మద్దతు ఇస్తున్న మార్గదర్శక చట్టాలుగా ఉన్నాయని వెల్లడించారు.

# ప్రజలు అవస్థలు పడుతున్న పట్టింపు ఏది: జనసేన మండల అధ్యక్షుడు షేక్ రహీం



దమ్మపేట నవంబర్ 25 (వుదయం ప్రతినిధి ):దమ్మపేట మండల కేంద్రంలో ప్రజలు ఇటీవల తరచూ వాంతులు విరోచనాలు స్వల్ప జ్వరలక్షణలతో ఆసుపత్రుల పాలవుతున్నారు.ఈనేపథ్యంలో దమ్మపేట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం తీవ్రంగా స్పందించారు మండల కేంద్రంలో పారిశుధ్యం పడకేసిందని మంచినీటి కలుషితం కారణంగానే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆరోపించారు.మండల కేంద్రంలో ప్రజలు గత 15 రోజులుగా వాంతులు, విరోచనాలు,జ్వరంతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని స్పందించాల్సిన శాఖల అధికారులు నిమ్మకునీరేత్తనట్టు వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. తక్షణమే అధికారులు స్పందించి మంచినీటి ట్యాంకులు పరిశీలించి మంచినీటి శాంపిల్స్ పరీక్షలు నిర్వహించాలని అలానే మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని సూచించారు. అదే విధంగా మేజర్ పంచాయతీ అయినప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా పారిశుధ్య నిర్వహణలో పూర్తిగా వెనకబడిపోయిందని ,రహదారుల వెంట ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని తీవ్ర స్వరంతో ఆందోళన వ్యక్తం చేశారు.పేరుకుపోయి అవినీతిగత కొంతకాలంగా దమ్మపేట మేజర్ పంచాయతీ కార్యాలయం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు ఇంటి నెంబర్ ,మరియు మ్యుటేషన్ ,పన్నుల పేరుతో కొందరు ముఠాగా ఏర్పడి దోచుకుంటున్నట్టు సంచలన ఆరోపణలు చేశారు గత మూడేళ్లుగా పంచాయతీ కార్యాలయ లావాదేవీలు , కార్యకలాపాలపై సిఐడి కి అప్పగించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రతి గ్రామంలో నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందిస్తాం..

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



పెద్దవంగర, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందిస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ. 1.30 కోట్ల నిధులతో చేపట్టిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి మంగళవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం విద్యుత్ పర్యవేక్షణ ఇంజినీర్ (ఎస్ఈ) విజయేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో అవస్థాపన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి నిరంతర, నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని చెప్పారు. ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ తో పెద్దవంగర, అమర్ సింగ్ తండా, గంట్లకుంట, కొరిపల్లి, ఉప్పెరగూడెం గ్రామాలకు వ్యవసాయ, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తున్నానన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2 వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాల నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. పెద్దవంగర మండలంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నపెద్దపీట వేసిందన్నారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దవంగర మండల అభివృద్ధికి ఈ ఉప కేంద్రం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రజలకు ఇకపై 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. విద్యుత్ రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, ఆధునీకరణ కార్యక్రమాలు రాష్ట్ర పురోగతికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా, సీనియర్ నాయకులు నెహ్రూ, ప్రవీణ్ రావు, మురళీ, శ్యాం, సైదులు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఉప్పలయ్య, దేవేంద్ర, మంజుల, కల్పన, వెంకన్న, రాజు, మల్లికార్జున చారి, విద్యుత్ అధికారులు రవి, చలపతిరావు, రమేష్ బాబు, రమణ, శ్రీధర్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మధిర, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ,వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి.లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు.మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా,డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు,మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్,చావా రామకృష్ణ రావు,సూరం కిషోర్, రామకోటేశ్వర రావు,మండల సమాఖ్య సభ్యులు,మహిళలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మధిర కోర్టులో శాఖా పరమైన తనిఖీలు



మధిర,నవంబర్ 25,(వుదయం ప్రతినిధి) ప్రజలకు నాణ్యమైన న్యాయ సేవలే లక్ష్యమని 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి మారగాని శ్రీనివాస్ మధిర కోర్టులో శనివారం నిర్వహించిన శాఖా పరమైన తనిఖీల్లో 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి మారగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.కోర్టు రికార్డులు,పెండింగ్ కేసుల స్థితి,రోజువారీ విచారణ ప్రక్రియ, కోర్టు పరిపాలన,కక్షిదారులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.పరిశీలనలు ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను మరింత ప్రజానుకూలంగా మార్చే బాధ్యత మన అందరిది.కోర్టులకు వచ్చే ప్రతీ కక్షిదారుకు కి సమయానికి న్యాయం అందించేందుకు సిబ్బంది అధికారులు తమ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. రెండు కోర్టుల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్న స్థానిక న్యాయమూర్తి దీప్తి వేములను అభినందించారు.ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో పనిచేస్తేనే న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది.కేసుల పెండెన్సీ తగ్గించడానికి వేగవంతమైన విచారణలు, పారదర్శక విధానం అత్యంత కీలకం అని ఆయన పేర్కొన్నారు.కోర్టు ప్రాంగణం, రికార్డు నిర్వహణ,డిజిటల్ సర్వీసుల అమలు,ఫైల్ మూవ్‌మెంట్ సిస్టమ్‌పై కూడా ఆయన ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రజలకు సహాయకంగా ఉండే విధంగా కోర్టు సిబ్బంది మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మధిర కోర్టు న్యాయమూర్తి దీప్తి వేముల మాట్లాడుతూ న్యాయాన్ని ప్రజలకు మరింత చేరువగా ఉండేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండ్స్ తోట వెంకన్న, మల్లేశ్వరరావు, సురేంద్రమణి, సుజాత, దివి, వినయ్, ఉపేందర్, పవన్కల్యాణ్, శ్రావణి, వందన, నాగమణి, న్యాయవాదులు, న్యాయ సిబ్బంది పరిపాలనా అధికారులు పాల్గొన్నారు.

# పెద్దవాగు బ్రిడ్జి అత్యంత ప్రమాదకర స్థితి.. ప్రజల ప్రాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యం!



గద్వాల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో అయిజలోని కర్నూలు రోడ్ పెద్దవాగు బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థలోకి చేరి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నదని భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్ర మానికి బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు తపాలా రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ ప్రమాదకర స్థితిలో పెద్దవాగు వంతెన అయిజ కర్నూల్ ప్రధాన రహదారిపై ఉన్న పెద్దవాగు బ్రిడ్జి స్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోంది.వంతెనపై తరచూ పెద్ద రంధ్రాలు ఏర్పడటంరోడ్డు పగుళ్లు విస్తరించడం వాహనాలు నియంత్రణ కోల్పోవడం సర్వసాధారణమై పోయాయి ప్రతి సారి గుంతలు వస్తే అధికారులు పోలీస్ శాఖ వారు కలిసి ఎర్రమన్ను పోసి జెసిబితో పూడ్చడం మాత్రమే చేస్తున్నారు. అది శాశ్వత పరిష్కారం కాదు, ప్రజల ప్రాణాలను కొంతసేపు మాత్రమే కాపాడే తాత్కాలిక చర్య. టి ఆర్ ఎస్ గత ప్రభుత్వ వైఫల్యంటి ఆర్ ఎస్ ప్రభుత్వం కాలంలో ప్రజల మళ్లీ మళ్లీ అభ్యర్థనలను పట్టించుకోలేదు.వంతెన శిథిలావస్థలో ఉన్నా శాశ్వత చర్యలు తీసుకోకపోవడంతో సమస్య మరింత తీవ్రమైంది ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పును పునరావృతం చేస్తోంది.వంతెన పూర్తిగా ప్రమాదకరంగా ఉన్నా,కొత్త బ్రిడ్జి నిర్మాణంపై ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు.ప్రజల భద్రతపై ఎలాంటి శ్రద్ధ లేకుండా వంతెనను అలాగే వదిలేయడం తీవ్ర నిర్లక్ష్యం, అసమర్థత ప్రజలకు పెరుగుతున్న ముప్పు రాత్రివేళల్లో ప్రమాదాల అవకాశం అత్యంత ఎక్కువబైక్‌లు గుంతల్లో పడిపోవడం కార్లు ఆటోలు నియంత్రణ కోల్పోవడం ప్రయాణికులు, కుటుంబాలు నిత్యం ప్రాణాలకు ముప్పు ఎదుర్కొంటున్న పరిస్థితి ఒక్క ప్రమాదం జరిగినా బాధ్యత ఎవరిది? ప్రజల ప్రాణాలకు విలువ లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.బీజేపీ డిమాండ్లు 1. పెద్దవాగు వంతెనను వెంటనే శాశ్వతంగా కొత్తగా నిర్మించాలి.2. ఎమర్జెన్సీ ఆధారంగా పునర్నిర్మాణ పనులు తక్షణం ప్రారంభించాలి. 3. తాత్కాలిక ప్యాచ్ వర్క్‌లతో ప్రజలను మోసం చేయడం వెంటనే ఆపాలి ప్రజల భద్రతపై బీజేపీ పోరాటం కొనసాగుతుంది.

# మీడియా వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 25( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లో మీడియా వర్సెస్ పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా కొనసాగింది. ఇలాంటి క్రీడా పోటీలు సామాజిక సమన్వయం, క్రీడాస్ఫూర్తి, స్నేహబంధాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని ఈ క్రికెట్ మ్యాచ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించి కొద్ది సేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్, మీడియా రెండూ సమాజానికి సేవ చేసే ముఖ్యమైన రంగాలు అని, ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు పరస్పర అర్థం చేసుకునే స్వభావాన్ని, టీమ్ స్పిరిట్‌ను మరింత పెంచుతాయి అని అన్నారు. అయితే టాస్ గెలిచిన మీడియా జట్టు నిర్ణీత 8 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేశారు. అనంతరం 45 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పోలీసు జట్టు 6 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో మీడియా టీమ్, పోలీస్ టీమ్‌లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాయి. ప్రేక్షకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్ ,సిఐ శివ శంకర్, డీ పీ ఆర్ ఓ రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఎస్.ఐ. నరసింహ, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రిటన్‌కు వీడ్కోలు పలికిన ఉక్కు దిగ్గజం లక్ష్మీ మిట్టల్



భారత సంతతికి చెందిన ఉక్కు దిగ్గజం, బిలియనీర్ లక్ష్మీ నివాస్ మిట్టల్ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత బ్రిటన్‌కు వీడ్కోలు పలికారు. 1995 నుంచి లండన్‌లో నివసిస్తున్న ఆయన తన నివాసాన్ని స్విట్జర్లాండ్‌కు మార్చారు. యూకే ప్రభుత్వం వారసత్వ పన్ను విధానంలో తీసుకురానున్న మార్పులే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.'సండే టైమ్స్ రిచ్ లిస్ట్' 2025 ప్రకారం లక్ష్మీ మిట్టల్ సంపద విలువ 15.4 బిలియన్ పౌండ్లు. ఈ సంపదతో ఆయన యూకేలో 8వ అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో నివసిస్తున్న ఆయన భవిష్యత్తులో దుబాయ్‌లో స్థిరపడే అవకాశాలున్నాయని సమాచారం. ఆయనకు ఇప్పటికే దుబాయ్‌తో పాటు ఐరోపా, అమెరికాలో కూడా ఆస్తులున్నాయి.రాజస్థాన్‌లో జన్మించిన లక్ష్మీ మిట్టల్, ఉక్కు పరిశ్రమలో ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేశారు. ఆయన స్థాపించిన 'ఆర్సెలర్ మిట్టల్' సంస్థ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. కంపెనీలో మిట్టల్ కుటుంబానికి సుమారు 40 శాతం వాటా ఉంది. 2021లో లక్ష్మీ మిట్టల్ సీఈఓ పదవి నుంచి వైదొలగగా ఆయన కుమారుడు ఆదిత్య మిట్టల్ ఆ బాధ్యతలను స్వీకరించారు.సుమారు 30 ఏళ్ల పాటు బ్రిటన్‌లో ఉన్నప్పటికీ అక్కడి పన్నుల విధానంలో మార్పుల కారణంగా ఆయన దేశం విడిచి వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది

# నైజీరియాలో కిడ్నాప్ నుంచి తప్పించుకున్న 50 మంది విద్యార్థులు

నైజీరియాలోని నైగర్ రాష్ట్రంలో ఒక కేథలిక్ పాఠశాల నుంచి సాయుధ దుండగులు అపహరించిన 300 మందికి పైగా విద్యార్థుల్లో 50 మంది తమ కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకున్నారని క్రైస్తవ సంఘం ఆదివారం వెల్లడించింది. అయితే నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబు సైతం.. తాజాగా జరిగిన మరో దాడిలో అపహరణకు గురైన 38 మంది భక్తులను రక్షించినట్లు ప్రకటించారు. నైగర్ రాష్ట్రంలోని సెయింట్ మేరీస్ కో-ఎడ్యుకేషన్ స్కూల్‌పై గత శుక్రవారం సాయుధులు దాడి చేసి, 303 మంది విద్యార్థులను, 12 మంది ఉపాధ్యాయులను కిడ్నాప్ చేశారు. నైజీరియా చరిత్రలోనే ఇది అతిపెద్ద సామూహిక అపహరణల్లో ఒకటిగా నిలిచింది. కిడ్నాపర్‌ల చెర నుంచి తప్పించుకున్న 50 మంది విద్యార్థులు తమ కుటుంబాలను కలుసుకున్నారని క్రిస్టియన్ అసోసియేషన్ ఆఫ్ నైజీరియా ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విద్యార్థుల వయసు 8 నుంచి 18 సంవత్సరాల మధ్య ఉన్నట్లు పేర్కొంది. అయితే పాఠశాల మొత్తం 600 మందికి పైగా విద్యార్థులు ఉండగా.. వారిలో దాదాపు సగం మంది కిడ్నాప్‌కు గురయ్యారు. మరోవైపు 51 మంది విద్యార్థులను రక్షించినట్లు అధ్యక్షుడు టినుబు ఎక్స్ వేదికగా ప్రకటించారు. అంతేకాకుండా "గత కొద్ది రోజులుగా మా భద్రతా దళాల కృషితో క్వారా రాష్ట్రంలోని ఎరుకులో అపహరణకు గురైన 38 మంది భక్తులందరూ రక్షించబడ్డారు" అని ఆయన పేర్కొన్నారు. తాను అస్సలే వెనకడుగు వేయనని.. నైజీరియా అధ్యక్షుడు టినుబు స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రంలోనూ ప్రతి నైజీరియా పౌరుడికి భద్రతకు హక్కు ఉందని పేర్కొన్నారు. తన పర్యవేక్షణలో, తాము ఈ దేశాన్ని సురక్షితం చేసి, తమ ప్రజలను రక్షిస్తామని పునరుద్ఘాటించారు. గత వారంలో మొత్తంగా రెండు సార్లు కిడ్నాప్ జరిగింది. తొలిరోజు 25 మంది విద్యార్థులను అపహరించిన దుండగులు.. రెండోసారి 303 మంది విద్యార్థులు సహా 12 మంది ఉపాధ్యాయులను కిడ్నాప్ చేశారు. అయితే దీనిపై స్పందించిన పోప్ లియో %×*%.. బంధీలను తక్షణమే విడుదల చేయాలని సాయుధులకు విజ్ఞప్తి చేశారు. ఏంజెలస్ ప్రార్థనల ముగింపులో ఆయన.. అపహరణకు గురైన అనేక మంది యువ బాలబాలికల పట్ల, వారి కుటుంబాల వేదన పట్ల తన ప్రగాఢ దుఃఖాన్ని వ్యక్తం చేశారు. నైజీరియాలో పెరుగుతున్న భద్రతాపరమైన ఆందోళనలు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పాఠశాలలను మూసివేయడానికి దారితీశాయి. దశాబ్దం క్రితం చిబోక్ పట్టణంలో ఇస్లామిస్ట్ ఉగ్రవాదులు దాదాపు 300 మంది పాఠశాల బాలికలను కిడ్నాప్ చేసినప్పటి నుంచి నైజీరియాలో ఇలాంటి సామూహిక అపహరణల పరంపర కొనసాగుతోంది. ఈ దాడులకు ప్రధానంగా క్రిమినల్ ముఠాలే పాల్పడుతున్నాయి. వారు తరచుగా డబ్బు కోసం, భద్రత లేని మారుమూల బోర్డింగ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకుంటారు. బాధితులు సాధారణంగా చర్చల తర్వాత విడుదలవుతారు.

# బీజేపీ నేతపై మహిళ సంచలన వీడియో.. నన్ను శారీరకంగా వాడుకున్నాడని తీవ్ర ఆరోపణలు



ఉత్తరాఖండ్: బీజేపీ లీడర్, మాజీ ఎమ్మెల్యేపై సెక్సువల్ హరాజ్మెంట్, మానసికంగా, శారీరకంగా వాడుకున్నాడనే ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. రెండో భార్యగా ప్రకటించిన మహిళ నుంచి ఇలాంటి అలిగేషన్స్ రావడం మరింత అటెన్షన్ క్యాచ్ చేశాయి. ఉత్తరాఖండ్ హరిద్వార్‌కు చెందిన జ్వాలాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సురేశ్ రాథోడ్‌కు భార్య రవీంద్రా కౌర్, కొడుకు లక్కీ రాథోడ్ ఉన్నాడు. అయితే ఈయన మరో మహిళ ఊర్మిళ సనావర్‌తో దీర్ఘకాలికంగా వివాహేతర సంబంధంలో ఉన్నాడు. ఈ ఏడాది జూన్‌లో స్టేట్‌లో బహుభార్యత్వాన్ని నిషేధించిన సమయంలో సురేష్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి.. ఊర్మిళను రెండో భార్యగా ప్రకటించాడు. ఆమె ప్రేమ గెలిచిందని తెలిపాడు. ఈ టైమ్‌లోనే ఆమె జుట్టును సెట్ చేసే వీడియో వైరల్ అయింది. అయితే బీజేపీ నాయకత్వం దీన్ని అవమానకరంగా భావించి.. షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. దీన్ని ఖండించిన సురేశ్.. దీన్ని సినిమా సీన్‌గా చెప్పి తప్పించుకున్నాడు. కానీ ఊర్మిళ మాత్రం తన సోషల్ మీడియా ప్రొఫైల్‌ను ఊర్మిళ సురేశ్ రాఠౌర్‌గా మార్చుకుంది. ఇక ఈ వివాహం తర్వాత సుమారు 5 నెలలకు ఇప్పుడు వివాదాలు మళ్లీ ఎక్కువయ్యాయి. దీంతో ఊర్మిళ ఏడుస్తూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. సురేశ్.. తనను నాలుగేళ్లుగా వాడుకుంటున్నాడని.. మానసికంగా, శారీరకంగా తన కోరికలు తీర్చుకున్నాడని చెప్పింది. సురేశ్‌కు తాను చట్టపరమైన భార్య అని.. కానీ అతని ఫస్ట్ వైఫ, కొడుకుతనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపింది. హరిద్వార్ ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. ప్రధాని నరేంద్ర మోడీ, యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ దామి తనకు న్యాయం చేయాలని కోరింది. సురేశ్ చాలా మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేశాడని ఆరోపించింది. రెండేళ్లుగా న్యాయం కోరుతున్నానని.. పార్టీలో పని చేసే మహిళగా ఉన్నా సాయం చేయలేదని బాధపడింది. నాలుగు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది.

# రూ.2 వేల వరకూ నగదు విరాళాలు వద్దు



న్యూఢిల్లీ : రాజకీయ పార్టీలకు రూ.2వేల వరకు నగదు విరాళాలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. ఎంత మొత్తం విరాళంగా ఇస్తున్నారన్న దానితో నిమిత్తం లేకుండా పారదర్శకత కోసం ప్రతి రాజకీయ విరాళాన్ని ఆదాయపన్ను పరిధి కిందకు తీసుకురావాలని పిటిషన్ కోరుతోంది. రూ.2వేల నగదు విరాళాలైనా సరే రాజకీయ పార్టీలు వెల్లడించాల్సిందేనని, ఎన్నికల కమిషన్ ఈ విషయంలో ఏ పార్టీని మినహాయించరాదని పిటిషన్ కోరుతోంది. తమ దాతల వివరాలను పూర్తిగా ఆ పార్టీలు వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంటోంది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్ నోటీసులు జారీ చేసింది. తమకు చెల్లించే మొత్తం ఎంతైనా సరే దానితో సంబంధం లేకుండా ఆ వ్యక్తి పేరు, ఇతర వివరాలను రాజకీయ పార్టీలు తప్పనిసరిగా వెల్లడించాలి. రాజకీయ విరాళాల విషయంలో పారదర్శకత పాటించడం కోసం నగదుగా ఎంత మొత్తమైనా సరే స్వీకరించరాదని పిటిషన్ కోరింది. భారత ఎన్నికల కమిషన్‌తోపాటూ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు, బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ సహా మొత్తంగా 14 రాజకీయ పార్టీలను ప్రతివాదులుగా పిటిషన్ చేర్చింది. ఖేమ్ సింగ్ భాటి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆయన తరపున సీనియర్ న్యాయవాది విజరు హన్సారియా వాదనలు వినిపిస్తారు. ఆదాయపన్ను చట్టం, 1961లోని సెక్షన్ 13ఎ క్లాజు (డి) చెల్లుబాటును ఈ పిటిషన్ సవాలు చేసింది. రాజకీయ పార్టీలకు ఆదాయపన్ను మినహాయింపును అనుమతించే ప్రత్యేక నిబంధన సెక్షన్ 13ఎ. రూ.2వేలు వరకు నగదు రూపంలో విరాళాలను స్వీకరించేందుకు పార్టీలను క్లాజు (డి) అనుమతిస్తోంది. సెక్షన్ 13ఎ (డి)లో ఒక లొసుగు వుందని పిటిషనర్ వాదించారు. ఈ లొసుగును ఉపయోగించుకుని అజ్ఞాత దాత రూ.2వేలు వరకు నగదు మొత్తాల చొప్పున ఒక రాజకీయ పార్టీకి ఎన్నిసార్లైనా డిజిటల్ చెల్లింపుల ద్వారా పెద్ద మొత్తాన్ని అందచేయవచ్చని ఆ పిటిషన్ పేర్కొంటోంది.

## పాక్ పారామిలిటరీ ప్రధాన కార్యాలయంపై ఆత్మాహుతి దాడి

పాకిస్థాన్‌లో దుండగులు రెచ్చిపోయారు. పెషావర్‌లోని పాక్ పారామిలిటరీ ప్రధాన కార్యాలయంపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు కమాండోలు మరణించగా.. పలువురు గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున పెషావర్‌లోని ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయంపై ఇద్దరు ఆత్మాహుతి బాంబర్లు దాడి చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఆ కార్యాలయాన్ని ముట్టడించిన ముష్కరులు వరుస దాడులు చేశారు. దీంతో అప్రమత్తమైన పారామిలిటరీ సిబ్బంది వారిపై కాల్పులు జరిపారు. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు కమాండోలు మరణించారు. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రధాన కార్యాలయంలో పల కొంతమంది ఉగ్రవాదులు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలు, స్క్వాడ్ బృందాలు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని తనిఖీలు చేపట్టాయి.

## ప్రధాని మోడీ చేతుల మీదుగా అయోధ్యలో చారిత్రక ధ్వజారోహణం

అయోధ్య: ఈ రోజు అయోధ్యలోని శ్రీరామ్ లల్లా ఆలయంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆలయంపై పవిత్ర ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆలయ నిర్మాణం కీలక దశలను పూర్తి చేసుకున్న తర్వాత జరుగుతున్న ఈ వేడుక దేశవ్యాప్తంగా రామ భక్తులకు ఒక గొప్ప సందర్భంగా నిలుస్తుంది. ఈ మహోన్నతమైన కార్యక్రమం కోసం రామ మందిరం, పరిసరాలు అపురూపంగా, సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ప్రధానమంత్రి మోడీ పర్యటన వివరాల ప్రకారం, ఆయన ఉదయం 10 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమానికి హాజరు కానున్నారు. అత్యంత ముఖ్యమైన ఘట్టం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. ఈ శుభ సమయంలో, మోడీ శ్రీరామ్ లల్లా ఆలయ పైభాగంలో, అంటే ప్రధాన శిఖరంపై, కాషాయ ధర్మ జెండాను లాంఛనంగా ఎగుర వేయనున్నారు. బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ అనంతరం, ఆలయ నిర్మాణం పూర్తికి ఇది ఒక బలమైన చిహ్నంగా నిలవనుంది. అయోధ్య రామ మందిరం మొత్తం పండుగ శోభను సంతరించుకుంది. వేలాది మంది భక్తులు, ఆహ్వానితులు ఈ చారిత్రక ఘట్టాన్ని తిలకించేందుకు అయోధ్యకు చేరుకుంటున్నారు. ధ్వజారోహణ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో రామయ్య దర్శనానికి భక్తులకు మరింత అందుబాటులోకి వచ్చేందుకు మార్గం సుగమం కానుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా జరుగుతున్న ఈ ధ్వజారోహణ, రామ మందిర చరిత్రలో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలవనుంది.

## సర్ ఒత్తిడి తట్టుకోలేకపోతున్నాం
## కోల్‌కతాలో సీఈఓ కార్యాలయాన్ని ముట్టడించిన బీఎల్‌ఓలు



కోల్‌కతా: తీవ్రంగా వున్న పని ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నామంటూ పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న సర్‌ప్రక్రియలో పాల్గొంటున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీఈఓ కార్యాలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కార్యాలయాన్ని ముట్టడిస్తున్న వారిని అడ్డుకునే క్రమంలో పోలీసులతో అక్కడ ఘర్షణ జరిగింది. బీఎల్‌ఓ అధికార్ రక్షా కమిటీ సభ్యులు ఉత్తర కోల్‌కతాలోని కాలేజీ స్క్వేర్ నుండి ప్రదర్శన చేపట్టారు. ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వున్న కార్యాలయానికి తాళాలు వేస్తామంటూ సింబాలిక్‌గా వారు తాళాలు, సంకెళ్ళు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. సెంట్రల్ కోల్‌కతాలో గల సీఈఓ కార్యాలయంలోకి వెళ్ళేందుకు పోలీసులు పెట్టిన బ్యారికేడ్లను తొలగించడానికి వారు ప్రయత్నించారు. సర్ సందర్భంగా తీవ్ర స్థాయిలో, అమానవీయమైన పని ఒత్తిడి వుంటున్నదని ఫిర్యాదులు చేసినా ఎన్నికల అధికారి పట్టించుకోవడం లేదని ఆందోళనకారులు విమర్శించారు. అందుకే తాము ప్రదర్శన చేపట్టాల్సి వచ్చిందని బీఎల్‌ఓలు చెప్పారు. రెండు మూడేండ్లకు పైగా పట్టే పనిని కేవలం ఇంత తక్కువ వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించడం సరికాదన్నారు. ఒత్తిడి తట్టుకోలేక చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇద్దరైతే ఆత్మహత్య కూడా చేసుకున్నారని కమిటీ విమర్శించింది. నవంబరు 4న రాష్ట్రంలో ప్రారంభమైన సర్ ప్రక్రియ డిసెంబరు 4తో ముగియనుంది. డిసెంబరు 9న ముసాయిదా జాబితా ప్రచురించాల్సి వుంది.

# ఉక్రెయిన్‌కు కృతజ్ఞత లేదంటూ ట్రంప్ ఫైర్..

షాకింగ్ రిప్లై ఇచ్చిన జెలెన్‌స్కీ



రష్యాతో నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు జెనీవాలో కీలక చర్చలు జరుగుతున్న సమయంలో.. ఉక్రెయిన్‌పై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని ఆపేందుకు తానెంతగానో కష్టపడితే.. కీవ్ తన ప్రయత్నాలకు సున్నా కృతజ్ఞతను తెలిపిందని ఆరోపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. అయితే ఇది చూసిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ.. వెంటనే స్పందించారు. ఎవరూ ఊహించని విధంగా రిప్లై ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఉక్రెయిన్ పట్ల తరచుగా భిన్నమైన వైఖరిని ప్రదర్శించే ట్రంప్.. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' ద్వారా తీవ్ర విమర్శలు గుప్పించారు. రష్యా డిమాండ్లకు అనుగుణంగా రూపొందించిన తన శాంతి ప్రణాళికపై ఉక్రెయిన్ నాయకత్వం.. తమ ప్రయత్నాలకు సున్నా కృతజ్ఞతను వ్యక్తం చేసింది అని పోస్ట్ పెట్టారు. అయితే ఈ పోస్టు చూసిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెంటనే స్పందించారు. ఎక్స్ వేదికగా దీటైన సమాధానం తెలిపారు. ఉక్రెయిన్ దేశం అమెరికాకు, ప్రతి అమెరికన్ హృదయానికి, వ్యక్తిగతంగా అధ్యక్షుడు ట్రంప్‌నకు పూర్తి కృతజ్ఞతతో ఉందని పేర్కొన్నారు. జావెలిన్ క్షిపణుల ప్రారంభం నుంచి తమ ప్రాజల ప్రాణాలను కాపాడుతున్న సాయాన్ని తామెప్పటికీ మర్చిపోమని వెల్లడించారు. అంతేకాకుండా ఉక్రెయిన్‌కు అమెరికా అందించిన ఆయుధాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇటీవలే అమెరికాతో స్నేహాన్ని వదులుకోవడానికైనా తాము సిద్ధమేనని.. కానీ ట్రంప్ ప్రతిపాదించిన ప్రణాళిక ఒప్పందానికి తాము అస్సలే ఒప్పుకోమని జెలెన్‌స్కీ వెల్లడించారు.

# అమెరికాకు నిఘా సమాచారం ఇవ్వం



మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునే పేరుతో వెనిజులాపై అమెరికా చేపట్టిన సైనిక చర్య, భూతల దాడులు చేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న బెదిరింపుల నేపథ్యంలో యూరోపియన్ యూనియన్ దేశాలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. కరేబియన్‌లోని కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలు ఆయా దేశాల చేతిలో ఉన్నాయని, అందుకే అవి జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయని పరిశీలకులు తెలిపారు. కరేబియన్ ప్రాంతానికి సంబంధించి ఫ్రాన్స్, నెదర్లాండ్స్, బ్రిటన్ వంటి యూరోపియన్ దేశాలు అమెరికాకు నిఘా సమాచారాన్ని చేరవేస్తున్నాయి. అయితే తాము అందిస్తున్న సమాచారాన్ని ఉపయోగించుకొని వెనిజులాపై అమెరికా దాడికి తెగబడుతుందేమోనని ఆయా దేశాలు ఇప్పుడు అనుమానిస్తున్నాయి. వలసవాద పాలకుల నుంచి బ్రిటన్ కొన్ని కరేబియన్ ప్రాంతాలను పొందింది. కొన్ని పెద్ద పెద్ద దీవులు ఇప్పుడు అధికారికంగా ఫ్రాన్స్‌లో భాగంగా ఉన్నాయి. ఇక వెనిజులా తీరంలోని మూడు దీవులు నెదర్లాండ్స్ అధీనంలో ఉన్నాయి. మదురో ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి అమెరికా కుట్ర చేస్తోందని, తీర ప్రాంతంలో యుద్ధ విమాన వాహన నౌకను మోహరించిందని వెనిజులా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. వెనిజులా అధ్యక్షుడు మదురో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్నారని అమెరికా నిందలు వేస్తోంది. వీటిని వెనిజులా పదే పదే ఖండిస్తూనే ఉన్నప్పటికీ అగ్రరాజ్యం ఆరోపణలు మాత్రం ఆగడం లేదు. కాగా వెనిజులా తీరానికి యాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న తన దీవుల విషయంలో ఫ్రాన్స్ ఆందోళన చెందుతోందని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ఏ యూరోపియన్ దేశం కూడా అమెరికాతో నిఘా సమాచారాన్ని పంచుకోబోదని ఫ్రాన్స్‌కు చెందిన సీనియర్ పోలీస్ అధికారి డిమిత్రీ జోలస్ చెప్పారు. నిఘా సమాచారాన్ని అమెరికాకు చేరవేస్తే అది దాడికి దారి తీయవచ్చునని ఫ్రాన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. కాగా నిఘా సమాచారాన్ని అమెరికాకు అందిస్తే కరేబియన్‌లో మాదక ద్రవ్యాల డీలర్లను ట్రంప్ మట్టుపెట్టే అవకాశం ఉన్నదని బ్రిటన్ చెబుతోంది.

# కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం.. ఏడుగురు నేతలపై సస్పెన్షన్ వేటు




న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దారుణంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. గతంలో గెలిచిన స్థానాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీలో క్రమశిక్షణను పునరుద్ధరించే దిశగా కఠిన చర్యలు చేపట్టింది. ఎన్నికల్లో పార్టీ ఓటమికి పరోక్షంగా, ప్రత్యక్షంగా కారణమయ్యారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు ముఖ్య నాయకులను ఏకంగా ఆరేళ్ల పాటు సస్పెండ్ చేసింది. పార్టీ అంతర్గత వ్యవహారాలపై బహిరంగ విమర్శలు చేయడం, నాయకత్వంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం వంటి 'పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు', 'క్రమశిక్షణ ఉల్లంఘన'కు పాల్పడ్డారని నిర్ధారించిన తర్వాత బీపీసీసీ ఉన్నత కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. పార్టీకి విధే యత చూపని, సంస్థాగత నిర్మా ణాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేసిన వారిపై ఇకపై ఉపేక్షించేది లేదని ఈ చర్య ద్వారా బీపీసీసీ స్పష్టం చేసింది. ఈ పరిణామం బీహార్ కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలను, విభేదాలను తీవ్రతరం చేసే అవకాశం ఉంది. సస్పెండ్ అయిన ఈ ఏడుగురు నేతలు బీహార్ కాంగ్రెస్‌లో వివిధ స్థాయిల్లో పని చేసిన కీలక వ్యక్తులు. వీరిని పార్టీ నుంచి బహిష్కరించడం వెనుక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయకుండా, ప్రత్యర్థులకు సహకరించడం, అంతర్గత విభేదాలను బహిర్గతం చేయడం ద్వారా పార్టీ ప్రతిష్ఠ ను దెబ్బతీశారనే ఆరోపణలు వీరిపై ఉన్నాయి. పార్టీ నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం మిగిలిన నాయకులకు ఒక హెచ్చరికగా పనిచేస్తుంది, తద్వారా రాబోయే స్థానిక సంస్థలు, జాతీయ ఎన్నికల నాటికి సంస్థాగత నిర్మాణం పటిష్టం అవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఇండియా గేట్ వద్ద నిరసన.. 22మంది అరెస్టు



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నెలకొందని, ప్రభుత్వం ఎలాంటి నియంత్రణా చర్యలు తీసుకోవడం లేదని నిరసిస్తూ ఇండియా గేట్‌కు సమీపంలో ఆదివారం నిరసనలు, ఆందోళనలు జరిగాయి. దీనిలో పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణ జరిగింది. అనేకమంది విద్యార్థులు గాయపడ్డారు. దీనిపై ఢిల్లీ పోలీసులు 22మందిని అరెస్టు చేశారు. వేర్వేరుగా రెండు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశారు. అనుమతి లేకుండానే ఇండియా గేట్ వద్ద నిరసనల నుండి వారిని పంపేయడానికి ప్రయత్నించినపుడు ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆందోళనకారులను అక్కడ నుండి తొలగించడానికి తాము ప్రయత్నించగా, తమపై పెప్పర్ స్ప్రే ఉపయోగించారని పోలీసు అధికారులు తెలిపారు. ఇండియా గేట్ సి హెక్సాగన్ వద్ద వారిని అడ్డగించగా వారందరూ పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళారని అక్కడ వున్న అధికారులతో మరో ఘర్షణ జరిగిందని వారు చెప్పారు. అయితే నిరసనకారులు పోలీసులు కట్టుకథలు చెప్తున్నారని, ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు కమాండర్ మాద్వి హిడ్మా పోస్టర్లను ప్రదర్శించినందుకే తమను టార్గెట్ చేశారని వారు స్పష్టం చేశారు. బిర్సా ముండా నుండి నేటి హిడ్మా వరకూ అడవుల కోసం పోరాడిన వారేనని అందుకే వాయు కాలుష్యం సందర్భంగా ఫొటోను ఉపయోగించారని పలువురు తెలుపుతున్నారు.

# రక్తమోడిన రహదారులు

చెన్నై: తమిళనాడులోని తెన్‌కాశి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ప్రయివేట్ బస్సులు ఎదురెదురుగా వచ్చి ఢకొనడంతో ఏడుగురు మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యల్లో చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధురై నుంచి సెన్‌కొట్టారు వెళ్తున్న ఓ ప్రయివేటు బస్సు దురైసామిపురం ప్రాంతానికి రాగానే, ఎదురుగా తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢకొ*ట్టింది. స్పాట్‌లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు మరణించగా, మరోకరు చికిత్స పొందుతూ మరణించారు. మరో 30 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. ప్రమాదం ధాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం తెన్‌కాశీ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తెన్‌కాశి జిల్లా కలెక్టర్ కమల్ కిశోర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అరవింద్ నేతృత్వంలోని పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు.

## సంపాదకీయం

# వందేమాతరంపై మళ్లీ రాజకీయ వివాదం

దేశ చరిత్ర, సంస్కృతి, స్వాతంత్ర్య పోరాటాన్ని కలుపుతూ నిలిచే ప్రతీకల్లో 'జన గణ మన', 'వందేమాతరం' అగ్రస్థానంలో ఉంటాయి. ఈ సంవత్సరం వందేమాతరం గీతం ప్రచురితమై 150 ఏళ్లు పూర్తవుతుండగా, దేశవ్యాప్తంగా సంబరాలు ప్రారంభమయ్యాయి.అయితే ఈ వేడుకల నడుమ, దేశాన్ని కలుపుకోవాల్సిన ఈ గీతం మళ్లీ రాజకీయ వివాదాల కేంద్రంగా మారింది. దీంతో వందేమాతరం చరిత్ర, దాని సంక్షిప్తీకరణ, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలు.. ఇవి మరోసారి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నవంబర్ 7న దేశ రాజధాని ఢిల్లీలో వందేమాతర సంబరాలని అధికారికంగా ప్రధాని మోడీ ప్రారంభించారు. అయితే దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వందేమాతర సంస్మృతి సందర్భాన్ని సైతం నరేంద్ర మోడీ అనవసర వివాదాలకు, విభజన రాజకీయాలకూ వేదికగా వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అందులో భాగంగా.. '90 యేళ్ల క్రితం..1937లో నెహ్రూ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా వందేమాతరం పాటను ముక్కలు చేసింది, పాటలోని కొన్ని చరణాలను తొలగించింది, దాని కారణంగా పాట ఆత్మ వేరు చేయబడింది, ఈ చర్య దేశ విభజనకు బీజం లాంటిది' అంటూ మోడీ అన వసర వివాదానికి తెర లేపారు. పైగా వందేమాతర గీతానికి జరిగిన అన్యాయం గురించి నేటి యువతరం తెలుసుకో వాలని, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని మోడీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అయితే గతంలోని పాలకులు అధికారాన్ని అనుభవిస్తూ, ఏమైనా తప్పులు చేసి ఉంటే.. ప్రశ్నించడంలో అర్థం ఉంది కానీ, దేశం బ్రిటిష్ వాడి దాస్య శృంఖలాల్లో నలిగిపోతున్న వేళ.. స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుంచి నడిపించి, దేశ ప్రజలకు మార్గ నిర్దేశనం చేస్తున్న సమయంలో.. ఆ స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పనులలో తప్పులు వెదకడమంటే.. దుస్సాహసమే అవుతుంది! 1937లో మన స్వాతంత్ర్య సమర యోధులు చేసింది వందేమాతరం పాటను ముక్కలు చేయడం కాదు.. దేశవ్యాప్త స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా సామాన్య ప్రజలు పాడడానికి అనుకూలంగా ఉన్న చరణాలను మాత్రమే స్వీకరించి, బాణీ కట్టి సంగీతాన్ని జోడించి ప్రచారం చేసారు..బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతాన్ని మొదట 1875లో నాటి ప్రముఖ బెంగాలీ పత్రిక 'బంగ్లా దర్శన్' అనే పత్రికలో అచ్చు వేసారు. బంగ్లా దర్శన్‌లో దర్శనమిచ్చిన వందేమాతర గీతంలో కేవలం రెండు చరణాలు మాత్రమే ఉన్నవి. 1883లో బంకించంద్ర రచించిన 'ఆనంద మఠ్' నవలలో ఈ పాటను జతపరిచారు. నవలలో జతపరిచే నాటికి.. మరో నాలుగు చరణాలు జోడించబడి, పాట నిడివి ఆరు చరణాలకు పెరిగింది. ఇది నాటి అవిభక్త బెంగాల్ ప్రాంతాన్ని మాతగా వర్ణిస్తూ సాగిన పాట అది. నేటి ఒడిశా, బీహారులతో పాటు ప్రత్యేక దేశంగా మారిన బంగ్లాదేశ్ ప్రాంతం కూడా నాటి అవిభక్త బెంగాల్‌లో భాగంగా ఉండేవి. అప్పుడు ఆ ఉమ్మడి రాష్ట్రం జనాభా ఏడు కోట్లు.. అందుకే వందేమాతర గీతం మూడవ చరణం మొదటి పంక్తిలో 'సప్తకోటి కంఠ కలకల నినాద కరలే' అని ఉంటుంది. ఆరు చరణాల పాటను సామాన్య ప్రజల్లో ప్రచారం చేయడం కష్టం. ఉద్యమ అవసరాల కోసం.. ఉత్తేజపరిచే ఆ గీతాన్ని ప్రజలకి మరింత చేరువ చేయాలనే సదుద్దేశంతోనే.. వందేమాతర గీతపు మొదటి రెండు చరణాలకు బాణీ కట్టించి.. స్వాతంత్ర ఉద్యమ సభలలో వినిపించడం మొదలు పెట్టారు. నాడు మన జాతీయ నాయకులు చేసిన ఆ చర్యను 'ముక్కలు చేయడం' అని బుద్ధి ఉన్నవాడెవడూ అనలేడు. దానికి సంక్షిప్తీకరణ (అబ్రిడ్జిమెంట్) అనే గౌరవనీయమైన పేరు ఉన్నది. ప్రజా శ్రేణులను కదిలించడానికి.. ఉద్యమ గీతాల సంక్షిప్తీకరణ అంతటా జరుగుతున్నదే. అది తప్పెలా అవుతుంది? ఈ సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని తీసుకున్న నాటి కాంగ్రెస్ సబ్ కమిటీలో జవహర్‌లాల్ నెహ్రూతో పాటు సుభాష్ చంద్రబోస్, ఆచార్య నరేంద్ర దేవ్, గురుదేవ్ రవీంద్రనాద్ ఠాగూర్, అబుల్ కలాం ఆజాదులూ ఉన్నారు. వారందరి సమిష్టి నిర్ణయం అది. జనగణమన గీతపు సంక్షిప్తీకరణను నేటికీ మన కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వాడుతున్నాం. అందులో ఎలాంటి తప్పును ఎవ్వరూ వెతకడం లేదు. వందేమాతర గీత సంక్షిప్తీకరణ నిర్ణయాలు మన దేశ చరిత్రలో రెండుమార్లు జరిగాయి. మోడీ ఉటంకించిన 1937తో పాటు..1950లోను జరిగింది. ఈ మారు ఆ పని చేసింది భారతదేశపు రాజ్యాంగ సభ. దేశ స్వాతంత్ర్య సిద్ధి తర్వాత.. ప్రజలెన్నుకున్న రాజ్యాంగసభ కొలువు తీరినప్పుడు.. స్వతంత్ర్య భారత జాతీయ గానంగా జనగణమనకు, జాతీయ గీతంగా వందేమాతరంకు అధికారికంగా గుర్తింపు ఇవ్వడం జరిగింది.వందేమాతర గీతానికి అధికారిక గుర్తింపు ఇచ్చే సమయంలోనూ బంకింగ్‌చంద్ర చట్టర్జి రచించిన మొత్తం 6 చరణాలలో మొదటి రెండు చరణాలను మాత్రమే స్వీకరించారు. మోడీ భాషలో చెప్పా లంటే 1937లో ఆ గీతానికి గాయ మైతే.. 1952లోనూ గాయమ యినట్టే! రాజ్యాంగ సభలో వందేమాతర సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని ప్రతిపాదించింది బాబూ రాజేంద్రప్రసాద్ కాగా.. వారందరి సమిష్టి నిర్ణయం అది. జనగణమన గీతపు సంక్షిప్తీకరణను నేటికీ మన కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వాడుతున్నాం. అందులో ఎలాంటి తప్పును ఎవ్వరూ వెతకడం లేదు. వందేమాతర గీత సంక్షిప్తీకరణ నిర్ణయాలు మన దేశ చరిత్రలో రెండుమార్లు జరిగాయి.గీతంగా వందేమాతరంకు అధికారికంగా గుర్తింపు ఇవ్వడం జరిగింది.వందేమాతర గీతానికి అధికారిక గుర్తింపు ఇచ్చే సమయంలోనూ బంకింగ్‌చంద్ర చట్టర్జీ రచించిన మొత్తం 6 చరణాలలో మొదటి రెండు చరణాలను మాత్రమే స్వీకరించారు. మోడీ భాషలో చెప్పా లంటే 1937లో ఆ గీతానికి గాయ మైతే.. 1952లోనూ గాయమ యినట్టే! రాజ్యాంగ సభలో వందేమాతర సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని ప్రతిపాదించింది బాబూ రాజేంద్రప్రసాద్ కాగా.. సమర్థించింది బీజేపీ పార్టీకి పూర్వరూపమైన భారతీయ జన సంఘ్ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ! మోడీ ఆవేదన నిజంగా వందేమాతర గీతం గురించే అయి ఉంటే.. మొదటి నిర్ణయం తీసుకున్న నాయకులతో పాటు రెండో నిర్ణయం తీసుకున్న నాయకులను కూడా ఆయన విమర్శించి ఉండేవారు.. కానీ ఆయన అలా చేయలేదు. సమర్థించింది బీజేపీ పార్టీకి పూర్వరూపమైన భారతీయ జన సంఘ్ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ! మోడీ ఆవేదన నిజంగా వందేమాతర గీతం గురించే అయి ఉంటే.. మొదటి నిర్ణయం తీసుకున్న నాయకులతో పాటు రెండో నిర్ణయం తీసుకున్న నాయకులను కూడా ఆయన విమర్శించి ఉండేవారు.. కానీ ఆయన అలా చేయలేదు. దీంతో ఆయన మనసులో ఉన్నది వేరే అని చెప్పకనే చెప్పారు! నేడు ప్రజల్ని రెచ్చగొట్టడం కోసం.. నాలుగు ఓట్ల కోసం.. మోడీ నెహ్రూని తిట్టగలరు కాని.. బాబూ రాజేంద్ర ప్రసాద్‌ను, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఏమీ అనలేరు పాపం! అదీ ఆయనకున్న సంకట స్థితి. అందుకే 1937 నిర్ణయం గురించి బాధతో మాట్లాడిన మోడీ.. 1950 నిర్ణయం గురించి వ్యూహాత్మకంగా మౌనం పాటించారని మనం అనుకోవాలి. ఏదేమైనా భారతదేశపు జాతీయ ఉద్యమ నాయకులు.. స్వాతంత్ర్య పోరాట సమయంలో చేసిన పనులలో తప్పులు వెతకడాన్ని, సమున్నత హిమాలయ శిఖరాలను చిన్నవిగా చూపించేందుకు ప్రయత్నించడాన్ని.. దేశ ప్రజలు క్షమించరు!

# రాజ్యాంగ ప్రతి రూపకర్త బి.ఎన్.రావు

బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందించిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు... "షెడ్యూల్డ్ కులాల ప్రయోజ నాలను కాపాడు కోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతా యుతమ్కైన అధికారం చేపట్టమని నాకు అప్పగించా రు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛైర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్య పడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగ్కైన, మరింత సమర్థవంతుల్కైన వారుండటం. అలాగే... "నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంతవరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు" అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొనడాన్ని బట్టి నరసింహారావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ కూడా రాజ్యాంగ సంతకం రోజున....భారత రాజ్యాంగానికి "ప్రణాళికను దృశ్యమానం చేసి, పునాది వేసిన వ్యక్తి" అని బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది. 1887 ఫిబ్రవరి 26న సంప్రదా య బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరెన్నిక గని, బ్రిటిష్ ఇండియా లో న్యాయ మూర్తిగా పనిచేసి, అపార అనుభవం గడించి, 1947లో బర్మా, 1950లో భారతదేశం రాజ్యాంగాలను రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు. నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 – 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (1950%–52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. కొంతకాలం (1944–45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ఫిబ్రవరి 1952 నుండి మరణించే వరకు, హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థాన న్యాయ మూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. 1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాండంను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభుత్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ,1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. సంస్కరణల కార్యాలయంలో ఉండటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించబడ్డారు. రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారుగా నియుక్తులు అయినారు. రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమ గ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం, భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకో గలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు.1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహా దారుగా బిఎన్ రావు నియ మించ బడ్డారు. ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయి దాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946 లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు, అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు. రాజ్యాంగ సలహాదారుగా అయన తయారు చేసిన ముసాయిదా అక్టోబర్ 1947లో సమర్పించ బడింది. ఇతర దేశాల రాజ్యాంగాలప్కై తనకు గల విస్తృత పరిజ్ఞానంతో, అలాగే మన దేశంలోని పరిస్థితులప్కై తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెర వేర్చారు రావు. ఈ ముసాయి దాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించి నవి పరిగణనలోకి తీసుకోబడ్డాయి. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను పరిశీలించడానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించ డానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వ బడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించ బడింది. ఇక బి.ఎన్. రావే స్వయంగా రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్ ను 315 గా రూపొందించారు.

చివరకు 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారం గానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.

# రాజ్యాంగ నిర్దేశంలో నడుస్తున్నామా!




డా: బుర్ర మధుసూదన్ రెడ్డి


భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 26 నవంబర్ రోజు 76వ "భారత రాజ్యాంగ దినోత్సవం" లేదా "సంవిధాన్ దివస్" ఘనంగా, సగర్వంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. దేశ చట్టపరమైన పునాదులు వేసిన రోజుగా ఈ రోజును జాతీయ ప్రతిబింబ దినంగా అత్యంత దేశ భక్తితో జరుపుకోవడం పరిపాటిగా, ప్రతి పౌరుడి కనీస కర్తవ్యంగా మారింది. రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ మౌళిక హక్కులు, పౌరుల కనీస బాధ్యతలు, సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ హృదయానికి ఊపిరిగా నిలుస్తున్నది. 2015లో భారత ప్రభుత్వం సంవిధాన్ దివస్ పాటించడం ప్రారంభమై వార్షిక ఉత్సవంగా మారింది. ఇదే రోజు "జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "నేషనల్ లా డే" పాటించడం కూడా జరుగుతోంది. భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ అక్షరాస్యత, పౌరుల బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు, యువతరాలను అనుసంధానం చేయడం కూడా ప్రధానంగా జరుగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం రావడం 1945 నాటికే ఖరారు కావడంతో డిసెంబర్ 1946లో 389 మంది ఉద్దండులుతో రాజ్యాంగ పరిషత్ (అసెంబ్లీ) ఏర్పాటు అయ్యింది. దేశ విభజన అనంతరం రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్యను 299కి కుదించారు. రాజ్యాంగ ముసాయిదాను 21 ఫిబ్రవరి 1948 నాటికే పూర్తి చేశారు.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 04 నవంబర్ 1948 రోజున రాజ్యాంగ సభలో అధికారికంగా రాజ్యాంగ ముసాయిదాను ప్రవేశపెట్టిన కీలక ఘట్టం తర్వాత రాజ్యాంగ ముసాయిదాపై తొలి పఠనం ప్రారంభమైనది. ఈ రోజున రాజ్యాంగ ముసాయిదాపై లోతైన చర్చలు, సవరణలు ప్రతిపాదించడం జరిగింది. నాటి రాజ్యాంగ సభ(కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ)లో ప్రతి సభ్యుడికి రాజ్యాంగ ముసాయిదా కాపీని అందించారు. తదుపరి 04 నవంబర్ నుంచి 09 నవంబర్ 1948 వరకు మొదటి పఠనం జరిగింది. ముసాయిదాపై దాదాపు 10 రోజుల పాటు చర్చలు జరిగిన పిమ్మట 17 నవంబర్ 1948 వరకు కొనసాగాయి. రాజ్యాంగ సభలోని నాటి సభ్యులు రాజ్యాంగ ముసాయిదాలోని పలు అంశాలపై చర్చలు జరిపి సూచనలు, సవరణలు తెలియజేశారు. తదుపరి వివిధ అధికారిక వాటాదారుల సూచనల ఆధారంగా కొన్ని సవరణలు కూడా జరిగాయి. భారత రాజ్యాంగాన్ని 2 ఏండ్ల 11 నెలల, 18 రోజుల్లో తయారు చేయడం జరిగింది. రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశం అయ్యింది. ఇందులో 114 రోజులు రాజ్యాంగ రాతప్రతిపై చర్చకు వెచ్చించారు. రాతప్రతిలో 7,635 సవరణలు ప్రతిపాదించగా, అందులో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించారు. 24 జనవరి 1950న 284 మంది రాజ్యాంగ సభ్యులు చిరు జల్లు పడుతున్న శుభవేళ సంతకాలు చేసారు. 26 జనవరి 1950 రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వేళ మనం గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఏట ఒక పరమ పవిత్ర పర్వదినంగా, ఘనంగా నిర్వహించుకుంటున్నాం. ఆ రోజున భారత రాజ్యాంగ సభ రద్దయి, తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో కొత్త పార్లమెంట్ ఏర్పడింది. స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సభలో రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు 292, భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు 93 మంది, ఛీఫ్ కమీషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు నలుగురు కలిపి మొత్తం 389 మంది ఉన్నారు. రాజ్యాంగ సభ తొలి సమావేశం పార్లమెంట్ భవనంలో 09 డిసెంబర్ 1946న జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య కృపలానీ, డా రాజేంద్రా ప్రసాద్?, సరోజినీ నాయుడు, బి ఆర్ అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామరాజు మొదలైన సభ్యులు ఉన్నారు. రాజ్యాంగ రాతప్రతిని తయారు చేయడానికి బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన డాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగంలో అవతారిక, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రి మండలి), శాసన వ్యవస్థ (పార్లమెంట్, ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు, జిల్లా కోర్టు), రాష్ట్రాలు (శాసన సభ, శాసన మండలి, గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం), ఎన్నికల వ్యవస్థ (రాజకీయ పార్టీలు, లోకసభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, రాష్ట్ర పార్టీలు, రాష్ట్ర శాసన సభ, రాష్ట్ర శాసన మండలి, స్థానిక సంస్థల ఎన్నికలు) లాంటివి పొందుపరుచబడ్డాయి. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం సగర్వంగా నిలుస్తున్నది. ఇందులో అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన మహా గ్రంథం మన రాజ్యాంగం. మొదట్లో అవతారికలా భారత దేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. తదుపరి జరిగిన 42వ రాజ్యాంగ సమరణ ద్వారా సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మార్చారు. నేటికి భారత రాజ్యాంగంలో మొత్తం 106 సవరణలు జరిగాయి. మొదటి రాజ్యాంగ సవరణ 1951లో జరుగగా, 106వ రాజ్యాంగ సవరణగా "నారీ శక్తి వందన్ చట్టం(చట్ట సభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు)" 2023లో జరిగింది. ఈ రోజు వేదికగా ప్రవేశిక పఠనం, విద్యా కార్యక్రమాలు, డాక్టర్ అంబెద్కర్‌కు నివాళులు, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు జరగడం పరిపాటిగా మారింది. జాతీయ గుర్తింపును బలోపేతం చేయడం, చట్టపరమైన చైతన్యం, చట్ట పాలన, చారిత్రక వారసత్వం, పౌరుల భాగస్వామ్యం కోరడం, రాజ్యాంగ రూపకర్తల్ని గుర్తు చేసుకోవడం లాంటి కారణాలతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు శాంతి, సమైక్యత, సంపద, సౌభాగ్యాలను అందించే మహా గ్రంథంగా మనకు మార్గనిర్దేశనం చేస్తున్నది. సమయానుకూలంగా, ప్రాధాన్యతాక్రమంలో భారత రాజ్యాంగంలో సవరణలు చేస్తున్నాం. రాజ్యాంగం గురించి తెలుసుకోవడం మాత్రమే ముఖ్యం కాదని, దానిని తూచా తప్పకుండా పాటించాలనా మరిచిపోరాదు. రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తే భరతమాత పౌరులుగా జీవించే హక్కును కోల్పోతారు. భారతీయులకు పరమ పవిత్ర జీవన గ్రంథంగా భారత రాజ్యాంగం సదా పూజించబడాలి, ఆచరణ మార్గం చూపాలి.

# చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య



సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారత దేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయత సాంస్కృతిక కళలలో ముఖ్యమైనదై, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత కళ దేశానికి గర్వకారణం. భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతనే ఊపిరిగా జీవించి, చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడి, వ్యవసాయ రంగం తర్వాత చేనేతకు గుర్తింపు తెచ్చిన చిత్తశుద్ధి గల జాతీయ నేత ప్రగడ కోటయ్య. ఆయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ పార్లమెంటే రియన్. చేనేత ఉద్యమానికి నాయకుడు. జాతీయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తునే, చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య. ఎన్.జి.రంగా అడుగు "జాడలలో నడిచి మహాత్మా గాంధీ ఆశీస్సులతో జాతీయ చేనేత కాంగ్రెస్ స్థాపించి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా సూచించారు. మగ్గంతో బట్టలు నేసే కుటుంబంలో పుట్టి పెరిగిన కోటయ్య దేశవ్యాప్త చేనేత కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా కొన ఊపిరి వరకు నిరంతరం శ్రమించారు. చేనేతరంగంతో పాటు రైతులు, జిన్నింగ్, స్పిన్నింగ్, కాంపోజిట్ మిల్లులపై ఆమూలాగ్రం అధ్యయనం చేసిన పరిశోధనా విద్యార్థి కోటయ్య. గుంటూరు జిల్లా నిడుబ్రోలులో ప్రగడ వీర భద్రుడు, కోటమ్మ దంపతులకు 1915 జూలై 26న కోటయ్య జన్మించారు. 1931లో ఎస్ఎస్ఎల్సీ స్కూలు ఫైనల్ ఉత్తీర్ణత సాధించి, కొంత కాలం బాపట్ల తాలూకా బోర్డులో ఉపాధ్యాయుడుగా పని చేశారు. మద్రాస్ టెక్స్టైల్స్ ఇన్స్టిట్యూట్ లో చదివి అక్కడ సూప ర్వైజర్గా పనిచేసారు. 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘంలో ప్రొడక్షన్ ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషి చేసారు. 1939లో జరిగిన మద్రాసు రాష్ట్ర కేంద్ర చేనేత సహకార సంఘం ఎన్నికల్లో డైరెక్టర్లుగా చేనేత నాయకులు ఎన్నికయ్యేలా కోటయ్య పథకం రచించి కృతకృత్యులయ్యారు. 1941లో బ్రిటిష్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేనేతరంగం స్థితిగతులను అధ్యయనం చేసేందుకు థామస్ కమిటీని నియమించగా, కమిటీని కోటయ్య గుంటూరు జిల్లాకు ఆహ్వానించారు. వంద పేజీల మెమొరాండాన్ని ఆ కమిటీకి అందజేశారు. 1942లో చెన్న రాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘాన్ని చైతన్య వంతంగా చేసేందుకు దావెర్ల రమాకాంతరావు అధ్యక్షులుగా, కోటయ్య ప్రధాన కార్యదర్శిగా కృషి చేశారు. నూలు కొరతను అధిగమిం చేందుకు నూలు ధరల స్థిరీకరణ కోసం చేనేత రక్షణ యాత్రలు నడిపారు. చేనేత పారిశ్రామికులకు చాలినంత నూలు సరఫరా చేయాలని, నూలు ధరలు అదుపులో పెట్టాలని, నూలు ఎగుమతులు ఆపాలని నినదిస్తూ కోటయ్య ఆందోళనలు చేపట్టారు. అన్ని జిల్లాల్లో ఆకలియాత్రలు, సత్యాగ్రహాలు పెద్దఎత్తున చేపట్టారు. మద్రాసు నగరంలో 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30 వరకు 75 రోజుల పాటు కోటయ్య సత్యాగ్రహం నడిపారు. దాదాపు పది వేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 75 రోజుల అనంతరం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి హరేకృష్ణ మెహతాబ్ మద్రాసు వచ్చారు. చేనేత కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు. మంత్రి ఇచ్చిన హామీలతో సత్యాగ్రహాన్ని విరమించారు. 1952 మద్రాసు శాసనసభ ఎన్నికల్లో కిసాన్ మద్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థిగా కోటయ్య చీరాల నియోజ చేనేత వర్గాల ప్రయోజనాలకోసం రేపల్లెలో సత్యాగ్రహం చేపట్టారు. ఫలితంగా కోటయ్య జైలు శిక్ష అనుభవించాల్సివచ్చింది. రెండున్నర దశాబ్దాలు చట్టసభల్లో సభ్యుడిగా ఉన్న కోటయ్య చేనేతే తన శ్వాస ధ్యాస అన్నట్లుగా జీవించారు. చట్టసభల్లో, బయట వేదికలపై చేనేత వస్త్ర రంగం గురించి ప్రసంగిస్తుంటే ప్రతి ఒక్కరూ ఆసక్తిగా వినేవారు. కోటయ్య డిమాండ్లు, ప్రతి పాదనలకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న చేనేత పారిశ్రామిక వర్గానికి చెందినది అయినందున ప్రతి సభ్యుడూ మద్దతు పలుకుతూ వచ్చారు. చేనేత కార్మికవర్గ ప్రయోజనాల కోసం నిరంతరం అప్రమత్తతతో ఉంటూ వచ్చారు. చేనేతకు సంబంధించి ప్రభుత్వం ఏ నిర్ణయం చేయాలన్నా కోటయ్యను సంప్రదించే చేసేది. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం పంతులు స్థాపించిన కృషీకార్ లోక్ పార్టీ ద్వారా శాసన సభ్యునిగా అఖండ విజయం సాధించి, సాధారణ ఎన్నికలలో చీరాల నుంచి శాసన సభ్యునిగా, 1957 నుంచి 1972 వరకు ఎమ్మెల్యేగా, 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా ఉన్నారు. అనంతరం 1990 నుంచి 1995లో మరణించేంత వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. 1974 నుంచి 1978 వరకు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేసారు. 1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. నిరంతరం ప్రజాజీవితం గడిపిన కోటయ్య అనారోగ్యం కారణంగా 1995 నవంబర్ 26న మరణించారు. 70వ జన్మదినం సందర్భంగా చీరాలలో జరిగిన సభలో ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి, కోటయ్య గారికి 'ప్రజాబందు' బిరుదు నిచ్చి సత్కరించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

కోటయ్య మరణాంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగడ కోటయ్య పేరు పెట్టడం జరిగింది.

# ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు సమర్పించండి



పెద్దపల్లి, నవంబర్ 25(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులను డిసెంబర్ 31 లోపు పూర్తిచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో ఎస్సీ విద్యార్థుల ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో 5 నుంచి 10వ తరగతి చదివే ఎస్సీ విద్యార్థులకు, అలాగే ప్రైవేట్ పాఠశాలలో 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థికి ఈ ప్రయోజనం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెడ్మాస్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్కాలర్‌షిప్ వివరాలను తెలియజేస్తూ, 5 నుంచి 8వ తరగతి ఎస్సీ బాలికలకు సంవత్సరానికి రూ. 1500, బాలురకు రూ. 1000, 9, 10వ తరగతి బాలబాలికలకు రూ. 3500 చొప్పున స్కాలర్‌షిప్ లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.
అందుబాటులో ఉన్న బృందాలుగా విడిపోయి, వెంటనే దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోని ఎస్సీ విద్యార్థులకు తక్షణమే సమాచారం అందించి https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల దరఖాస్తు హార్డ్ కాపీలను వారి బయోమెట్రిక్ అథెంటికేషన్ పూర్తిచేసి, ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. సకాలంలో దరఖాస్తు చేసుకోకపోతే విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందనే విషయాన్ని పరిగణలోకి తీసుకుని, ఈ పనిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హెచ్.డబ్ల్యూ.ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్.జి.వో.ల సంఘం ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు!

## ఉద్యోగుల సంక్షేమానికి ఎన్.జి.వో.ల సంఘం కట్టుబడి ఉంది: శ్రీ మారెం జగదీశ్వర్, డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్)



హైదరాబాద్ ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ మరియు కార్యదర్శి శ్రీ కుర్రాడి శ్రీనివాస్ నాయకత్వంలో ఈ రోజు హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో గర్భాశయ క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని కేడర్లకు చెందిన వందలాది మంది మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనేక మంది ఉద్యోగులకు ప్రాథమిక పరీక్షలు మరియు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ ఆసుపత్రి నుండి డా. సూర్యశ్రీ (ఆసుపత్రి తనిఖీలు మరియు సేవలు, ప్రోగ్రామింగ్ ఆఫీసర్), డా. సౌజన్య, డా. స్వాతి, డా. సంకల్పు ఉద్యోగులకు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడంపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రముఖుల ప్రసంగాలుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మారెం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్), అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీ ఎం. సత్యనారాయణ గౌడ్, డా. సూర్యశ్రీ మరియు డిప్యూటీ డైరెక్టర్, ట్రెజరీస్ డిపార్ట్‌మెంట్ శ్రీమతి వసుంధర పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా యూనియన్ క్యాన్సర్ అవగాహన శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఇంటి పనులు పూర్తి చేసుకుని కార్యాలయానికి వచ్చి, ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనిచేయడం వలన వైద్య పరీక్షలకు తగిన సమయాన్ని కేటాయించలేకపోతున్నారని, అందుకే యూనియన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. శిబిరం నిర్వహణకు అనుమతినిచ్చి, పూర్తి సహాయ సహకారాలు అందించిన శ్రీ జగదీశ్వర్ మరియు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డా. ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులలో క్యాన్సర్ కేసులు ఆందోళనకరమైన స్థాయిలో పెరుగుతున్నాయని, ఈ విషయంలో ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీఓస్ యూనియన్ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన శిబిరాల నిర్వహణకు సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్ చికిత్సలో ప్రారంభ దశలో గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి మహిళా ఉద్యోగి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల ఆరోగ్యం పట్ల



సంఘం యొక్క చిత్తశుద్ధిని ఆయన పునరుద్ఘాటించారు. శ్రీ మారెం జగదీశ్వర్ గారు ఈ అవగాహన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా యూనియన్‌ను అభినందించారు. మహిళా ఉద్యోగులు కుటుంబ బాధ్యతలను, కార్యాలయ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందున వారి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ శిబిరాలు ఉద్యోగుల శ్రేయస్సు కోసమేనని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మహిళల్లో అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. నివారణ, చికిత్స కంటే ఉత్తమమని ఆయన ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ఆరోగ్యంగా ఉంటేనే, ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయగలమని చెప్పారు. అందుకే, ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా యూనియన్ ఈ దిశగా చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.ఆర్. రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గీత, శ్రీ ఖాలేద్ అహ్మద్, శంకర్, వైదిక్ శేస్త్ర, శ్రీధర్, ముఖీం ఖురేషి, యూనియన్ (సిటీ) అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు శ్రీమతి శైలజ, శ్రీమతి గీత, నాగిరెడ్డి, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీ రాజు, శ్రీ నరేందర్,
శ్రీమతి శ్రీదేవి, కుమారి సాహితి, కాంత కుమారి, శ్రీ మొహమ్మద్ వహీద్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి): జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు జిల్లా ప్రజల ఆకాంక్ష అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ. 3.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరొంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదేని ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పటి వరకు సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం పూర్తిగా తీరిందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు, సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203 పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడా కృషి చేస్తున్నామన్నారు. గతంలో నెలకు 50 నుండి 100 వరకు మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈసీఐఎల్ సీఎస్ఆర్ నిధులతో సీమెన్స్ సంస్థ ద్వారా అత్యాధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలు స్కానింగ్ సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి, సూపరింటెండెంట్ డా రాజేంద్ర ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే వడ్డీ లేని రుణాలు

## గజ్వేల్ లో 6 మండలాలకు 3718 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 99 లక్షలు వడ్డీలేని రుణాల పంపిణీ

## భవిష్యత్తు లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి భాగంగా మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం ఐఓసి లో గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 6 మండలాలకు 3718 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 99 లక్షలు వడ్డీలేని రుణాల పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు ధరించి వచ్చిన మహిళలను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు. నేను కలెక్టర్ గా విధుల్లో చేరిన తర్వాత మహిళలతో చాలా సార్లు సమావేశం కావడం జరిగిందనీ ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, రేషన్ కార్డు పంపిణీ, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీలేని రుణాల పంపిణీ ఇతర కార్యక్రమాల్లో మహిళాలుందరిని కలుసుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు డిసెంబర్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు గల 28 కోట్ల 97 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణీ సెప్టెంబర్ 2024 నుండి సెప్టెంబర్ 20 25 వరకు 15 కోట్ల 59 లక్షల వడ్డీలేని రుణాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ 199624 చీరల పంపిణీ చేశాం అన్నారు. జిల్లాలో రేషన్ కార్డు సంబంధించి 26721 కొత్త రేషన్ కార్డులు 74386 సభ్యుల చేర్చడం జరిగిందని 446.32 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు 11201 ఇండ్లకు 9090 ఇండ్లకు 129 కోట్ల 63 లక్షలు లబ్ధిదారులకు అకౌంట్ లో జమచేసాం అని తెలిపారు. జిల్లాలో మహాలక్ష్మి 179791 గ్యాస్ కనెక్షన్ వారికి 22 కోట్ల 83 లక్షలు గ్యాస్ సబ్సిడీ అందజేశం అన్నారు. జిల్లాలో గృహ జ్యోతి పథకం లో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ గాను 206125 గృహాలకు 97కోట్ల 97 లక్షలు ప్రభుత్వం అందజేసింది




అన్నారు. జిల్లాలో రైతు భరోసా లో 320379 రైతుల ఖాతాల్లో 355 కోట్ల 68 లక్షలు రైతుల అకౌంట్లో జమ చేశాం. జిల్లాలో ఉచిత బస్సు సౌకర్యం 7కోట్ల 20 లక్షల మంది మహిళలు ప్రయాణించిన వారికి గాను 240కోట్ల 87 లక్షలు ప్రభుత్వం భరించింది. ప్రభుత్వ ఇచ్చిన గ్యారెంటీలు అందరూ లబ్ది పొంది భవిష్యత్తు లో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఒక ఎంటర్ ప్రైజెస్ కింద అభివృధి చెందాలని తెలిపారు. మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలు కలసి మెలిసి సంక్షేమ ఫలాలు పొంది అందరూ లబ్ది చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రేణుక, మండల సమాఖ్య అధ్యక్షులు, పలు మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్ల నిర్మాణం కొరకు ఆకారపు అరుణ్ పటేల్ కృషి



హబ్సిగూడ ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): హబ్సిగూడ 8వ డివిజన్ మధురానగర్ గణేష్ నగర్ వాసవి నగర్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లో గత కొంత కాలంగా పురాతన రోడ్లు మరియు గుంతలతో ప్రజలు ఇబంది పడుతున్న సందర్భంగా ఆ సమస్యను పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో నూతన రోడ్లు నిర్మించాలని స్థానిక ఎ ఈ సాయి కిరణ్, సూపర్వైజర్ రమేష్ రాథోడ్ తో మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పర్యటించి,సీసీ రోడ్డు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో బస్తి వాసులు మధురానగర్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ యాదవ్, ప్రధాన కార్యదర్శి జగదీష్ అశోక్ రెడ్డి,వెంక రెడ్డి నగర్ యా కాంత్ రవీందర్, వేణు, శోభన్,శారద,ఆకుల సురేష్ రఘు, పటేల్ వాసవి నగర్ స్థానికులు కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, కిషోర్,సింగజోగి ప్రకాష్, సింగజోగి కుమార్, రాజేష్, ప్రైమతుల్లా,నారాయణరెడ్డి, సిద్ధులు, గణేష్, సంతోష్, శిరీష,వెంకటేష్,రామ్ రెడ్డి, నగర్ వాసులు ప్రధాన కార్యదర్శి రాకేష్ భాను, రాములు, నవీన్,వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు కృత్రిమ గర్భధారణ



నిజాంసాగర్, నవంబర్ 25(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో మంగళవారం గోపాలమిత్ర కె.సిద్దు పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఎదకు వచ్చినప్పుడు పాడి రైతులు తమను సంప్రదిస్తే వాటికి కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్ వేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న తమతో వెట్టి చాకిరి చేయించుకుంటూ తమకు నెలసరి వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని, ఫలితంగా తాము ఇతరుల వద్ద అప్పులు చేయవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తమకు నెలసరి వేతనాలు సక్రమంగా అందించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టి పేట, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి




అధికారులతో కలిసి చెక్కును అందజేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.
దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, ఎంపీడీఓ సరోజ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రావు, నాయకులు కందుల మోహన్, గుత్తికొండ శ్రీధర్, నవాబ్ ఖాన్, చిన్న రమేష్, సీసీ లచ్చన్న, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు నియమ నిబందనల పాటించాలి

నిజాంసాగర్, నవంబర్ 25(వుదయం ప్రతినిధి): వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమ నిబందనలు పాటించాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సూచించారు. ఆయన మంగళవారం నిజాంసాగర్ ప్రధాన రహదారిపై తన పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లితండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని,
అనుకోని ప్రమాదం సంభవిస్తే వాహన యజమానితో పాటు పిల్లలపై సైతం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. దృవపత్రాలు లేకుండా వాహనాలను రోడ్డుపైకి తీసుకురాకూడదని సూచించారు.



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

## సిద్దారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్

సత్తుపల్లి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో సత్తుపల్లి తాసిల్దార్ సత్యనారాయణ, జిపిఓ పద్మావతి, గ్రామ సెక్రెటరీ యాకూబ్ పాషా, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సిద్ధారం గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు మట్ట చెన్నారావు, గోళ్ళమూడి మధుబాబు,గోళ్ళమూడి కృష్ణయ్య, గుత్తు వసంతరావు, మరిడి రామారావు, సున్నం వెంకటేశ్వరరావు, ప్రసాద్, తోటకూరి లక్ష్మణరావు, మరియు స్వయం సహాయక మహిళా సంఘాల నాయకులు కృష్ణకుమారి,సమ్మక్క, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

❖ బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



బెల్లంపల్లి, నవంబర్ 25, (వుదయం ప్రతినిధి): మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బలంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని 2 వేల 671 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 31 లక్షల 12 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ఆడనున్న స్లేట్ పాఠశాల విద్యార్థి



జన్నారం,నవంబర్ 25(వుదయం విలేకరి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్ టోర్నీలో స్లేట్ పాఠశాలకు చెందిన విద్యార్థి పవార్ సాయి తేజ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో అండర్ 17 విభాగంలో బ్యాటింగ్,బౌలింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. చదువుతో పాటు క్రీడలలో కూడా అసాధారణ ప్రతిభ చూపుతున్న పవార్ సాయి తేజను స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్స్ శిరిన్, శ్రీదేవి,పిఈటీ లు బానోత్ సంతోష్, మంతెన నాగేష్, జోష్నా, ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యుత్ వైర్లను సరి చేయడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం

♦ గ్రామపంచాయతీ నుంచి వినతిపత్రం ఇచ్చిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే.
♦ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి.



ఖానాపురం నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలంలోని దబీర్ పేట గ్రామంలోని విద్యుత్ వైర్లు త్రిఫేస్ మోటార్లకు వెళ్లే లైన్, గ్రామానికి సప్లై అయ్యే సింగిల్ ఫేస్ లైన్లు ఒకే స్తంభాలకు నుంచి కరెంటు సరఫరా చేయడంతో సింగల్ ఫేస్ లైను వైర్లు లూజాయి గాలి దుమారానికి వేలాడుతూ విద్యుత్కు పలుమార్లు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ మంగమ్మకు అక్టోబర్ 25న మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ద్వారా తీర్మానం చేసి గ్రామస్తుల సంతకాలు చేసిన లెటర్ ను అందజేసి నెల రోజులు కావస్తున్న నేటి వరకు లూజాయి లైన్లు రిపేరు చేయడంలో ఎలాంటి స్పందనలేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాషబోయిన రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైర్లు లూజాయి గాలి దుమారానికి సింగల్ ఫేస్ వైర్లు, త్రీఫేస్ వైర్లు ఒకదానికి ఒకటి ఆనుకొని షార్ట్ సర్క్యూట్ అవ్వడం గ్రామంలోని పలువురి ఇండ్లలో ఉన్న టీవీలు ఫ్రిజ్లు ఫ్యాన్లు తదితర వస్తువులు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోతున్నాయని పలుమార్లు ఏఈకి తెలిపినట్లు ఆయన తెలుపుతూ, గ్రామపంచాయతీ కార్యదర్శి అంబాటి వరుణ్ కుమార్ ద్వారా ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ లెటర్ ప్యాడ్ పై రాతపూర్వకంగా రాయించి గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ఏఈకి తమ కార్యాలయంలో అందజేసిన నేటి వరకు విద్యుత్ శాఖ అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలుపుతూ, విద్యుత్ అధికారులు లూజ్ వైర్లను సరి చేయకపోతే ఒకటి రెండు రోజుల్లో ధర్నా చేయడానికి గ్రామస్తులందరూ సిద్ధమవుతున్నట్లు ఆయన విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు.

# ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద అయ్యప్ప స్వాములు పూజలు



ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి ప్రక్కన హనుమాన్ బస్టాండ్ సమీపంలోని హనుమాన్ విగ్రహం వద్ద అయ్యప్ప స్వాములు మంగళవారాన్ని పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచ్చి రామస్వామి, కొత్తపెల్లి వెంకటేశ్వర్లు, అయ్యప్ప స్వాములు పోనుగోటి యుగంధర్ స్వామి, తుడి కుమార్ స్వామి, తరాల నరేష్ స్వామి, కేసోజు మధుస్వామి, మహేందర్ స్వామి, రముస్వామి, రమేష్ స్వామి, రిత్విక్ స్వామి, శ్రీనుస్వామి, కేశవులుస్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎంఎస్ఎస్ ఆర్థిక సహాయం



రాయపర్తి నవంబర్ 25(వుదయం ప్రతినిధి): మండలంలోని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండారి రాజు బండారి రామ వారికి ఇద్దరి కూతుర్లు వారి యొక్క వయసు 11 సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు, ఇంత చిన్న వయసులోనే వారి తల్లి ఆలనా పాలన లేకుండా క్యాన్సర్ అనే మహమ్మారి వారి ఇంటి కుటుంబం లోని తల్లిని కబలించింది, బండారి రాజు దివ్యాంగుడు మత్స్యకార వృత్తి చేసుకుని జీవనం సాగించేవాడు,పిల్లలను చదివిపించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ పట్టణానికి వెళ్లి అక్కడ సోడా బండి నడుపుకుంటూ ,వారి భార్య అయిన బండారి రామ ,ఇంట్లో పాచి పని చేసుకుంటూ, పిల్లలను చదివిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి యొక్క జీవన ప్రయాణంలో "బ్రెస్ట్ క్యాన్సర్" అనే మహమ్మారి వారి యొక్క ఇంటి మహాలక్ష్మిని కబలిచ్చింది. క్యాన్సర్ మహమ్మారి కోసం శక్తికి మించి రాజు సోడాల బండి అమ్ముకుంటూ ఐదు లక్షల వరకు ఖర్చు చేసి బసవతారకం హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్యం చేయించిన ఫలితం లేకపోయింది. తినడానికి సరైన న్యూట్రిషన్ ఫుడ్ లేక ఆ పాచి పని చేస్తుండే ఆ తల్లి ఎంత అరణ్య రోదన అనుభవించిందో ఇంత చిన్న వయసులోనే ఎన్ని కష్టాలు అనుభవించిన దివ్యాంగుడైన రాజు కుటుంబాన్ని ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్ ప్రోత్సాహంతో పెనర రాజు ముదిరాజ్, తాడెం వెంకటస్వామి ముదిరాజ్ (ఎమ్మార్వో పర్వతగిరి) దండు చిరంజీవులు ముదిరాజ్, పులి సదానందం ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, ఓరుగంటి తిరుపతి ముదిరాజ్, తాళ్ల రవీందర్ ముదిరాజ్, జట్టబోయిన రాజేందర్ ముదిరాజ్. ముద్రబోయిన సుధాకర్ ముదిరాజ్ చెవ్వ సతీష్ ముదిరాజ్, బండారి అశోక్ ముదిరాజ్ ,ముద్రబోయిన వెంకన్న ముదిరాజ్, ముదురబోయిన కొమురయ్య ముదిరాజ్, బిక్షపతి ముదిరాజ్, భాష బోయిన నరసయ్య ముదిరాజ్, చెవ్వ యాకయ్య ముదిరాజ్, సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, కుల బాంధవులందరూ పాల్గొని వారికి 33033/– రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ముద్ర బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లల చదువును కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారికి సహాయం అందిస్తానని తెలియజేశారు.

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం

♦ బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, వీల్ చైర్ పంపిణీ.
♦ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై స్థానిక సంస్థ ఎన్నికలలో గ్రామాల ఇన్చార్జి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని పార్టీ కార్యకర్తల సైనికులకు పనిచేయాలని పిలుపునిచ్చారు.సోమవారంమండలంమైలారంగ్రామంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలోమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభాగ్యులు అయిన 50 మంది వికలాంగులు, వృద్ధులు లకు బ్యాటరీ సైకిల్ లు, ట్రై సైకిల్ లు, వీల్ చైర్"లి లను రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఐసి నెంబర్ అన్నమనేని



ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):మండలంలోని దబీర్ పేట గ్రామంలోని సొసైటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పిఐసి నెంబర్ అన్నమనేని రవీందర్ రావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా ప్రభుత్వ మద్దతు ధరతోపాటు 500 రూపాయల బోనస్ తో కలిపి సన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తెలుపుతూ, ప్రభుత్వము ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2389, కామన్ గ్రేడ్ వరి ధాన్యానికి 2369 రూపాయలు నిర్ణయించిందని మండల రైతులకు పిఐసి నెంబర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఆంజనేయులు, స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రవి, నాయకులు నీలం రాజు, అన్నమనేని దేవేందర్ రావు, సిద్ధబోయిన పాపయ్య, ఈసం నరసయ్య, తాటి పుల్లయ్య, గంధం కార్తీక్, దానసరి సురేష్, ఈసం సుమన్, పేరబోయిన కుమార్, మధుకర్, బొల్లు రాజమౌళి, ఈక సాంబయ్య, బానోత్ హస్నా, ఈక ప్రశాంత్, సంగెం అనీష్, ఈక కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులలో ఏటీఎం ల వద్ద లావాదేవీలు చేసే కష్టమర్లు అప్రమత్తంగా ఉండాలి

❖ నారాయణపేట సిఐ శివశంకర్



నారాయణపేట నవంబర్ 25( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ బ్యాంకుల వద్ద, ఏటీఎం ల వద్ద ఉన్న ప్రజలను, బ్యాంకు అధికారులను సి ఐ శివ శంకర్,ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బ్యాంకుల వద్ద కస్టమర్లు లావాదేవీలు జరిపే సమయంలో డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎంలో వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, ఇంటికి తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సీఐ తెలిపారు.

# ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ



అలంపూర్ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ గ్రామం భవాని ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రోజు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ నుండి విడుదలైన కుట్టుమిషన్ లను రాష్ట్రస్థాయి ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కొత్వాల్ రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ముస్లిం సోదరి మనులకు ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆ కుట్టు మిషన్లను ముస్లిం మహిళలకు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలల బ్యాంకు ఖాతాలో నెల నెల 2500 వేల రూపాయలను వేస్తామని ఇంతవరకు వేయలేదు, సబ్సిడీ కింద గ్యాస్ అమౌంట్ కూడా ఇంతవరకు బ్యాంకు ఖాతాలో వెయ్యలేదు, కళ్యాణి లక్ష్మి షాది ముబారక్ కు అర్హులైన ఆడపడుచులకు తులం బంగారం మొదలగు ఆరు గ్యారెంటీల పొం దుపరిచిన పథకాలను ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాల అవుతున్న ఇప్పటి వ రకు మహిళలకు అందాల్సిన పథకాలను అందేటట్టు తగు చర్యలు తీసుకోవాలని పై అధికారులను రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధు లను ఎమ్మెల్యే కోరారు అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్లను ముస్లిం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ముస్లిం మహిళలకు ఒక అన్నగా ఒక త మ్ముడిగా అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన పథకాలైన నిధులైన మీకు అందుబాటులో లేదా అందజేయడంలో నా యొక్క బాధ్య తగా భావిస్తానని అల్లంపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్త లు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

➤ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలం ఊకల్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల 90 మంది విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ వలన ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలకు తన సొంత ఆర్థిక సాయంతో విద్యార్థులకు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శిరీష, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ ఎంపీపీ,నాగపూరి రాంబాబు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కృష్ణ మూర్తి అయ్యగారు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ ,మండల పార్టీ నాయకులు బొమ్మినేని సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,చందు రామ్, దళిత రత్న పోలేపాక బిక్షపతి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ , విద్యార్థులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ



వెల్దండ నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): వెల్దండ మండల వాసవి క్లబ్ నూతన అధ్యక్షులుగా మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన ఆలంపల్లి కృష్ణ. ఎన్నికయ్యారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చురామకృష్ణ , 2026 గవర్నర్ కల్మిచర్ల రమేష్ ,చార్టెడ్ ప్రెసిడెంట్ పూరి రమేష్ సమక్షంలో ఎన్నుకున్నారు మండల వాసవి క్లబ్ అధ్యక్షులుగా ఆలంపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పూరి అనిల్, కోశాధికారిగా కాశం అరవింద్ వనిత క్లబ్ అధ్యక్షురాలు ఆలంపల్లి అనిత, ప్రధాన కార్యదర్శి పూరి లక్ష్మి, కోశాధికారి కాసం శ్రీదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మాజీ ఆర్సి సాతాపూర్ మల్లేష్, మాజీ ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ మాట్లాడుతూ రాబోయే కొత్త సంవత్సరంలో వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు

# రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన – 2.0 (PMKSY–2.0) లోని వాటర్షెడ్ అభివృద్ధి కార్యక్రమం రైతులకు వ్యవసాయ పనులను సులభతరం చేయడానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించి, స్వయంగా రైతులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భారం తగ్గించేందుకు, పంట ఉత్పత్తి పెంచేందుకు PMKSY-2.0 ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. సబ్సిడీపై అందజేస్తున్న పనిముట్లు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని, నీటి సంరక్షణ, భూసారం పెంపు, పంటల పోషణ వంటి అంశాల్లో వాటర్షెడ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని, భవిష్యత్తులో మరింత సహాయ పథకాలను తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. PMKSY-2.0 (వాటర్షెడ్) ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇ. రమేశ్ మాట్లాడుతూప్రాజెక్ట్ లక్ష్యాలు, రైతులకు అందుతున్న ప్రయోజనాలు, భూసంరక్షణ కార్యక్రమాల పురోగతిని వివరించారు. పరికరాల వాడుకతో పంట దిగుబడులు మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వాటర్షెడ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా ప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు, పాల్గొన్నారు.వ్యవసాయ పరికరాలు అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



జన్నారం, నవంబర్ 25(ఉదయం విలేకరి) జన్నారం మండలం లోతోర్రే గ్రామపంచాయతీలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ ఆదేశానుసారం మహిళలకు ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణి చేశారు. మహిళలను కోటేశ్వర్లు చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమన్న ధ్యేయంతో పని చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లోతోర్రే గ్రామపంచాయతీ మహిళా సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్,సిసీ సునీత,ఖానాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మండాడి ననేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్సెంగా జగదీష్ కుర్సెంగా షెడ్మారావు, రాయిసిడం జ్యోతిరాం, మండాడి బహదూర్ షా, కుర్సెంగా భగవంత్ రావు,విఓ సత్యం,మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండే బీఆరెస్ పార్టీ
### "పల్లె పల్లెనా గులాబీ జెండా" కార్యక్రమం



కొండపాక ,నవంబర్ 25 (ఉదయం ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న మోసపూరిత పాలనను నిరసిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాలతో గజ్వేల్ బీఆరెస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో నేటి నుండి కొండపాక మండల వ్యాప్తంగా " పల్లె పల్లెనా గులాబీ జెండా" కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నట్టు దుద్దెడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనెకుమార్ యాదవ్. బీఆరెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులను వార్డ్ మెంబర్లతో పాటు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా గెలిపించుకునే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను ప్రజలకు అర్థమయ్యేలాగా వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు అందే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండి.మగ్దుమ్, బీసీ సెల్ నాయకులు బసవరాజు నవీన్ చంద్, విద్యార్థి విభాగం నాయకులు గాధగోని రాకేష్ గౌడ్, చిక్కుడు సాయికిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రెస్ క్లబ్
- 2 నూతన కార్యవర్గం ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(ఉదయం జిల్లా ప్రతినిధి): మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ప్రెస్ క్లబ్ 2 నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కోరుకొప్పుల సదాశివ్, ఉపాధ్యక్షులుగా తోట చంద్రశేఖర్, రెవెల్లి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్, సహాయ కార్యదర్శులుగా కోండ్ర తిరుపతి గౌడ్, రెవెల్లి రాజబాబు, రెవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారిగా రెవెల్లి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా కొండగొర్ల సంతోష్, తాళ్లపల్లి రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నిట్టూరి నగేష్, కావేరి రామకృష్ణ, గాడిచర్ల కిషన్ లు పాల్గొన్నారు.

## లాబోరేటరీ నిర్వహణపై శిక్షణ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(ఉదయం జిల్లా ప్రతినిధి): కాటారం సబ్ డివిజన్ లోని జిల్లా పరిషత్ స్కూల్స్,యూపీ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కే జి బి వి పాఠశాలల్లో పనిచేయుచున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులకు మహాదేవపూర్ స్కూల్ కాంప్లెక్స్ లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ అనిల్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రయోగాలు నిర్వహించడం, ప్రయోగ దీపికలు ఉపయోగించడం, రికార్డు చేయడం, న్యాస్ ఫలితాలతోపాటు బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ స్కూల్ తదితర అంశాలపై జిల్లా రిసోర్స్ పర్సన్స్ బి ప్రభాకర్ రెడ్డి,కుర్రి శ్రీనివాస్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనిద్దేశించి మండల విద్యాధికారి ప్రకాష్ బాబు మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న విషయాలు తరగతి గదిలో అమలు పరిచి విద్యార్థులలో ప్రాక్టికల్స్ యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకునేలా చేయాలని అన్నారు.

# ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య



నాగర్ కర్నూల్ నవంబర్ 25(ఉదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం నాడు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రంస్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడుజి ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.. అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుందని ఆయన అన్నారు.. ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయని ఆయన అన్నారు.. రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి రుక్కుద్దీన్ మహమూద్ లింగం అసన్ శ్రీను మల్లేష్ కాసిం చందు శివ రాముడు పుల్లయ్య సత్తి రాజు రాముడు కాజా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తప్పని తిప్పలుగా మారిన విద్యార్థుల బోధన

- గదుల కొరతతో విద్యకు ఆటంకం.
- పాఠశాలలోనే రహదారి ఏర్పాటు ఘోరం.
- వంటగది లేక ఆరుబయట చెట్లకిందనే వంట ఏర్పాటు.
- అంగన్వాడి, ప్రైమరీ స్కూల్, హై స్కూల్ ఒకే చోట.
- కాంపౌండ్ వాల్ లేక ఇక్కట్లు.
- బాత్ రూమ్ లేక ఆరుబయటకు వెళ్తున్న విద్యార్థులు
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలి
- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.





గద్వాల నవంబర్ 25 (ఉదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో కె.టి.దొడ్డి మండలంలోని ఇర్కిచేడు గ్రామంలో విద్యార్థులు చదివే పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థుల బోధనకు తీవ్ర ఆటంకాలు ఎదురవు తున్నాయని, పాఠశాల అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తిష్ట వేశాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను సమస్యలపై ఆరా తీశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య ముఖ్యమని, అలాంటి విద్య కోసం విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు ఎన్నో రకా లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలో అనేక రకాల సమస్యలు తిష్ట వేశారని తెలిపారు పదవ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలో గదుల కొరత తీవ్రతరంగా ఉండడంతో విద్యార్థుల ఒకే చోట ముడిపడడం చాలా కష్టతరమైందని, గ్రామంలో అనుకూలంగా ఉన్న ప్రభుత్వ స్థలానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ స్కూల్, అంగన్వాడి పాఠశాలలు కూడా మూడు ఒకేచోట ముడి పడడంతో పాఠశాల ఇరుకునకు గురైందని విద్యార్థుల ప్రామాణికాన్ని బట్టి, తరగతి గదులను పెంచుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యా ర్థినీలకు బాత్రూం లేక మూత్ర విసర్జనకు బహిర్భూమికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొం దని వెంటనే బాత్రూం లను నిర్మించాలని కోరారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని పాఠశాల ఆవరాన్నే రహదారిగా ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉంద న్నారు వంట గదులు లేక చెట్ల కింద ఆరు బయట వంట వార్పు చేయడం ద్వారా వర్షాకాల సమయంలో కష్టతరమైన పనిగా మారిందన్నారు. కావున వెంటనే గదుల కొరతను తీర్చి పాఠశాలలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు గ్రామంలో రాజకీయ నాయకులు కక్షపూ రితంగా పాఠశాల విద్య,అభివృద్ధిపై రాజకీ యం చేస్తున్నారని, అలాంటివి అలాంటి దురాలవాటును మానుకోవాలని హెచ్చ రించారు. అంగన్వాడి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యల పరి ష్కారం కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు సుభాష్, విజయ్, గొర్ల తిమ్మప్ప, రమేష్,సుదర్శన్,గ్రామ నాయకులు జయప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హలో దివ్యాంగ ఉద్యోగి చలో జోగులాంబ గద్వాల్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(ఉదయం జిల్లా ప్రతినిధి): హలో దివ్యాంగ ఉద్యోగి చలో జోగులాంబ గద్వాల్ అనే కార్యక్రమానికి దివ్యాంగ ఉద్యోగస్తులందరూ తరలిరావాలని డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ నెల 30 వ తేదీన ఉదయం 10 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం లో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో జరగబోయే రాష్ట్ర స్థాయి దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. దివ్యాంగ ఉద్యోగులకు చాలా సమస్యలు ఉన్నాయని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు ఆర్థిక పరమైన అంశాలు ఆర్థికేతర అంశాలతోపాటు ప్రభుత్వ ఉత్తర్వులు నిర్వహించడంలో జాప్యం లాంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న మన సమస్యల పరిష్కార మార్గం కోసం అసోసియేషన్ నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ఉద్యోగుల ఎన్నో జటిలమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యోగుల జే ఏ సి చైర్మన్ వి. లచ్చి రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా శాఖ వారు రాష్ట్ర స్థాయి దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు అని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల బాధ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మన ఐక్యత ద్వారా మన సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందని సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్తాయని తెలిపారు.

## రిటైర్ అంగన్వాడి ఆయా మృతి
- అంగన్వాడీ టీచర్లు ఆర్థిక సహాయం



ఖానాపురం, నవంబర్ 25 (ఉదయం ప్రతినిది): మండలంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని బోడియతండా అంగన్వాడి ఆయా జరుకుల సాలమ్మ (65) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని బుధరావుపేట సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతురాలి కుటుంబానికి 4500 ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పల్లెపాటి రాణి, పొడుపుగంటి సునీత, దేవేంద్ర, వెంకటలక్ష్మి, మాధవి, మంజుల, యశోద, రాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## మండల బిసి జేఏసీ కమిటీ ఏకగ్రీవం



ఖానాపురం, నవంబర్ 25 (ఉదయం ప్రతినిధి): మండల బీసీ జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల బీసీ జేఏసీ గౌరవ సలహాదారులు వల్లేపు శ్రీనివాస్, కొరే సుధాకర్, లింగిడి వెంకటేశ్వర్లు, రాధారపు అశోక్ లు తెలిపారు. మండల బీసీ జెఏసీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. మండల బీసీ జేఏసీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాములు,ఉపాధ్యక్షులు నోముల నరేష్,లెంకలపల్లి రవికుమార్, నాంచారి కుమార్, సహాయ కార్యదర్శులు గొడుగు ఐలోని, ముద్దంగుల సంపత్, కోడిమల్ల యాకస్వామి,కోశాధికారి కోడి అశోక్, కార్యవర్గ సభ్యులు చిట్టబోయిన ప్రవీణ్, కోరె రాము, మల్లం దర్గయ్య, ములుకుంట్ల యాకన్న, పోతరాజు కుమార్, రాగం సతీష్, బొమ్మెర మునేందర్, రేపాక సురేష్, బొళ్ళు మురళి, భూషబోయిన రాజు, పులిగిల్ల నాగరాజు, అనబత్తుల విజయ్, నార్లపురం పాపయ్య, తాళ్ళపెల్లి కమలాకర్, ఎల్ది భాస్కర్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు

## ఇంటింటికి సీనియర్ సిటిజెన్‌ల సేవ



రాయపర్తి నవంబర్ 25 (ఉదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని మండల పెన్షన్ దారుల సంఘం , సీనియర్ సిటిజన్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి జీవన్ ప్రమాణ యాప్ ద్వారా లైవ్ సర్టిఫికెట్లను ఆన్లైన్లో నమోదు చేసినట్టు అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్ ఖాన్ ,రావుల భాస్కర్ రావుల తెలిపారు. ప్రతి సంవత్సరం పింఛను పొందుటకు లైవ్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుంది దీనిలో భాగంగా వృద్ధులైనటువంటి వారు ఎస్ టి ఓ కు చేరుకోలేక పోయేవారు సర్టిఫికెట్ ఇవ్వడంలో జాప్యం జరిగేది పెన్షన్ లో ఇబ్బందులు వచ్చేవి దీని నివారించడం గాను సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతున్నది అని తెలిపారు . ఈ సందర్భంగా కొండపల్లి సుగుణమ్మ మల్లెల శోభారాణి మరుపోదు సోమలక్ష్మి ప్రేమలీల ఆకుల నరేందర్ రావు తదితరుల ఇండ్ల వద్దకే వెళ్లి సేవలందించామని తెలిపారు.

## ఉపాధి అవకాశాల కల్పనే యాదవ ట్రస్ట్ లక్ష్యం
### ఈనెల 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా
### వైసీటి జిల్లా అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్



పెద్దపల్లి,నవంబర్ 25 (ఉదయం ప్రతినిధి): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ సుమారు1000 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దాదాపు18 కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయని వివరించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి శాంతినగర్‌లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం భవన ఆవరణంలో ఉదయం 10 గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాను జిల్లాలోని అన్ని వర్గాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ నాయకులు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్,తమ్మడ బోయిన ఓదెలు యాదవ్,సభ్యులు ఎలుక కొమరయ్య,తువ్వ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశం ఉందన్న ఆర్బీఐ గవర్నర్




రుణ గ్రహీతలకు త్వరలో శుభవార్త అందే సూచనలు కనిపిస్తున్నాయి. వడ్డీ రేట్లను మరింత తగ్గించేందుకు బలమైన అవకాశాలు ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఓ ప్రముఖ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, రెపో రేటు కోతకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కీలక సంకేతాలిచ్చారు.అక్టోబర్‌లో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలోనే భవిష్యత్ రేట్ల కోతపై సూచనలు ఇచ్చామని, ఆ తర్వాత వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు కూడా సానుకూలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతం వద్ద రికార్డు కనిష్టానికి చేరడం రేట్ల తగ్గింపునకు మార్గం సుగమం చేస్తోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆహార పదార్థాల ధరలు తగ్గడం, వినియోగ వస్తువులపై పన్నుల కోత వంటివి ఇందుకు దోహదపడ్డాయి. 2025 ప్రథమార్థంలో ఎంపీసీ రెపో రేటును 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. ఆగస్టు నుంచి దాన్ని స్థిరంగా కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న కమిటీ సమావేశంలో రేట్ల కోతపై తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ వెల్లడించారు.ప్రస్తుతం రెపో రేటు 5.5 శాతంగా ఉంది. ఒకవేళ డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే అది 5.25 శాతానికి చేరుతుంది. అదే జరిగితే గృహ, వాహన, ఇతర రుణాలపై ఈఎంఐల భారం గణనీయంగా తగ్గుతుంది. ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం ప్రభుత్వ పదేళ్ల బాండ్ల రాబడులు నాలుగు పాయింట్లు తగ్గి 6.48 శాతానికి చేరాయి.

## కొత్త వ్యాపారంలోకి అదానీ గ్రూప్




అదానీ గ్రూప్ కొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టనుంది. ఇప్పటికే విమానయాన రంగంలో ఉన్న సంస్థ త్వరలో ఏవియేషన్–శిక్షణ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. దీనికోసం అదానీ గ్రూప్ ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్(ఎఫ్ఎస్‌టీసీ)ను కొనుగోలు చేసేందుకు ముందస్తు చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2012లో ఏర్పాటైన ఎఫ్ఎస్‌టీసీ గురుగ్రామ్, హైదరాబాద్, ముంబైలలో ఉన్న నాలుగు సిమ్యులేటర్ కేంద్రాలతో పాటు హర్యానా, సూరత్, సోలాపూర్‌లలో నాలుగు విమాన శిక్షణ అకాడమీలను నిర్వహిస్తోంది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ (ఏడీఎస్‌టీ), ప్రైమ్ ఏరో మధ్య 50:50 జాయింట్ వెంచర్ అయిన హారిజన్ ఏరో సొల్యూషన్స్ ద్వారా ఈ కొనుగోలు ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నారు. ఏడీఎస్‌టీ పూర్తిగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యంలో ఉంది. అయితే ప్రైమ్ ఏరోను ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ కుమారుడు ప్రజయ్ పటేల్ ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్ఎస్‌టీసీ కంపెనీ 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ. 214.5 కోట్ల ఆదాయాన్ని, రూ. 124.2 కోట్ల నిర్వహణ లాభాలను నమోదు చేసింది.

## ఆర్బీఐ కొత్తగా రూ. 5000 నోట్లు తీసుకొస్తుందా?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ. 5 వేల విలువైన కరెన్సీ నోట్లను జారీ చేస్తుందంటూ.. సోషల్ మీడియాలో విస్తృతంగా పోస్టులు, వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో చాలా మంది నిజమనే నమ్ముతున్నారు. తెలిసీ తెలియక వాటిని ఇతరులకు షేర్ చేయడం.. సామాజిక మాధ్యమాల్లో రీపోస్ట్ చేయడం వంటివి చేస్తున్నారు. దీంతో జనం దీనిని నిజమని నమ్మేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రచారాన్ని అధికారికంగా ఖండించింది. ఈ సమాచారం పూర్తిగా అవాస్తవం అని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం.. సోమవారం సాయంత్రం తన ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. 'కొత్త రూ. 5 వేల నోట్లను తీసుకురావాలన్న నిర్ణయమేదీ ఆర్బీఐ తీసుకోలేదు. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదు.' అని ఆ పోస్టులో తెలిపింది. ఇటీవలి కాలంలో నకిలీ సమాచారం వ్యాప్తి, ఆన్‌లైన్ మోసాలు విస్తృతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తరచుగా ప్రజల్ని అప్రమత్తం చేస్తూనే ఉంది.

## స్పామ్ కాల్స్‌ను బ్లాక్ చేస్తే సరిపోదు




స్పామ్ కాల్స్‌కు సంబంధించి టెలికాం నియంత్రణ సంస్థ కీలక ప్రకటన చేసింది. మొబైల్‌ఫోన్‌కు వచ్చే స్పామ్ కాల్స్, మెసేజ్‌లను బ్లాక్ చేస్తే సరిపోదని, తప్పనిసరిగా డీఎన్‌డీ యాప్ నుంచి రిపోర్ట్ చేసి తీరాలని సోమవారం ప్రకటనలో స్పష్టం చేసింది. సబ్‌స్క్రైబర్లు ఇచ్చిన ఫిర్యాదుల ద్వారా ఇప్పటివరకు సుమారు 21 లక్షల మొబైల్ నంబర్లను నిషేధం విధించాం. ఈ ఫిర్యాదులన్నీ డీఎన్‌డీ యాప్ నుంచే వచ్చాయి. అప్పుడే తాము కూడా చర్యలు తీసుకుంటాం. కేవలం మొబైల్స్‌లో సదరు స్పామ్ కాల్స్, మెసేజ్‌లను బ్లాక్ చేస్తే పరిష్కారం ఉండదు. డీఎన్‌డీ ద్వారా ఫిర్యాదు చేయడంతోనే ఆయా నంబర్లను గుర్తించి శాశ్వతంగా నిషేధించడానికి వీలుంటుందని ట్రాయ్ తెలిపింది. కాబట్టి యూజర్లు డీఎన్‌డీ యాప్ నుంచి స్పామ్ కాల్స్, ఎస్సెమ్మెస్‌ల గురించి ఫిర్యాదు ఇవ్వాలని ట్రాయ్ సబ్‌స్క్రైబర్లను కోరింది. వ్యక్తిగతంగా తమ మొబైల్స్‌లో నంబర్లను బ్లాక్ చేసి ఊరుకోవద్దని అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. యూజర్లు డీఎన్‌డీ యాప్‌లో నంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలని, ఆ తర్వాత కాల్ లాగ్‌లో స్పామ్ కాల్స్, మెసేజ్‌లను ఎంచుకుని 1909కి రిపోర్ట్ చేయాలని తెలిపింది. ఈ పక్రియ పూర్తయిన తర్వాత అక్‌నాలెడ్జ్‌మెంట్ వస్తుంది.

## ట్రాయ్ కొత్త ఆదేశాలతో జియో నుండి కొత్త ప్లాన్లు

ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం కేవలం వాయిస్ కాలింగ్, ఎస్ఎంఎస్‌లను లక్ష్యంగా చేసుకుని రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాలకు అనుగుణంగా, తక్కువ ధరకే డేటాతో సంబంధం లేకుండా ఈ ప్లాన్లను అందిస్తోంది. కొత్తగా రూ.458 మరియు రూ.1958 ధరలతో ఈ ప్లాన్లు జియో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. రూ.458 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకున్న వినియోగదారులకు 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. దీని కింద దేశంలోని ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. దీంతో పాటు 1000 ఎస్ఎంఎస్‌లు, జియో టీవీ, జియో సినిమా వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్ ఉంటుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి మొబైల్ డేటా లభించదు.అలాగే దీర్ఘకాలిక వ్యాలిడిటీ కోరుకునే వారి కోసం రూ.1958 ప్లాన్ ప్రవేశపెట్టారు. దీని వ్యాలిడిటీ ఏకంగా 365 రోజులు. ఈ ప్లాన్ ద్వారా అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఎస్ఎంఎస్‌లు, ఉచిత నేషనల్ రోమింగ్ సౌకర్యం, జియో యాప్‌లకు కాంప్లిమెంటరీ సబ్‌స్క్రిప్షన్ కూడా పొందవచ్చు. ఈ కొత్త ప్లాన్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో జియో తన పాత ప్లాన్ల జాబితా నుంచి రూ.479, రూ.1899 ప్లాన్లను తొలగించింది.




## కూలుతున్న 'క్రిప్టో'.. భారీగా పతనం

ఇటీవలి కాలంలో ఆకాశాన్ని తాకిన క్రిప్టోకరెన్సీలు ఇప్పుడు కూలిపోతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి అనేక ప్రముఖ క్రిప్టోలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. ముఖ్యంగా బిట్ కాయిన్ విలువ కేవలం కొన్ని వారాల్లో 25 శాతం మేర పతనమై పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. నవంబర్ మొదట్లో 1.10 లక్షల అమెరికా డాలర్లకు పైగా ఉన్న బిట్ కాయిన్ ధర ఇప్పుడు 80,553 డాలర్లకు పడిపోయింది. ఇది 2022 జూన్ తర్వాత బిట్ కాయిన్‌కు వచ్చిన అతి పెద్ద పతనంగా మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. కేవలం బిట్ కాయిన్ మాత్రమే కాదు, ఇథీరియం, సొలానా వంటి ఇతర ప్రధాన క్రిప్టోకరెన్సీల విలువలు కూడా గణనీయంగా తగ్గాయి.

## వినియోగమే భారత వృద్ధికి అతిపెద్ద చోదక శక్తి




కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఆదాయ పన్ను కోత, వడ్డీ రేట్ల తగ్గింపు వంటి పరిణామాలు దేశ ఆర్థికవ్యవస్థ వృద్ధికి దోహదపడతాయని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పీ గ్లోబల్ అభిప్రాయపడింది. దీనివల్ల ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులతో పోలిస్తే వినియోగం కీలక చోదకంగా నిలుస్తుందని సోమవారం ప్రకటనలో ఎస్అండ్‌పీ గ్లోబల్ పేర్కొంది. తగ్గించిన జీఎస్టీ రేట్లు మధ్యతరగతి నుంచి వినియోగానికి మద్దతిస్తాయి. ఈ మార్పులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే కాకుండా వచ్చే 2026–27లోనూ వినియోగం పెరిగేందుకు, వృద్ధికి మద్దతిచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో భారత వృద్ధి అంచనాలను 2025–26లో 6.5 శాతం, 2026–27కి సంబంధించి 6.7 శాతం వృద్ధి సాధిస్తుందని ఎస్అండ్‌పీ గ్లోబల్ తెలిపింది. అధిక అమెరికా సుంకాలు, ప్రపంచ వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత్‌లో స్థానిక గిరాకీ బలంగా ఉంది. భారతీయ ఉత్పత్తులపై అమెరికా సుంకాలను తగ్గించే సంకేతాలు కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొంది.

## గువహటిలో భారత్ చెత్త బ్యాటింగ్..



గువహటిలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా బ్యాటర్ల వైఫల్యంపై వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ విమర్శలు గుప్పించాడు. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై టీమిండియా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టడంపై విమర్శనాస్త్రాలు సంధించాడు. తాను తుది జట్టులో ఉండి ఉంటే.. కథ వేరేలా ఉండేదంటూ.. పరోక్షంగా చెప్పాడు. ఈ మ్యాచ్ ప్రస్తావన తేకుండానే.. తన మనసులోని మాటను అందరికీ అర్థమయ్యేలా ఒక్క పోస్ట్‌తో చెప్పేశాడు. గువహటి వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 489 పరుగులు చేసింది. అనంతరం భారత్.. 201 పరుగులకే ఆలౌట్ అయింది. కేఎల్ రాహుల్ (22), సాయి సుదర్శన్ (15), ధ్రువ్ జురెల్(0), రిషభ్ పంత్ (7), నితీశ్ కుమార్ రెడ్డి (10), రవీంద్ర జడేజా (6) దారుణంగా విఫలమయ్యారు. దీంతో ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ తీరుపై కరుణ్ విమర్శలు గుప్పించాడు. 'కొన్ని పరిస్థితులు మనసుకు బాగా తెలిసిన అనుభూతిని కలిగిస్తాయి. అలాంటప్పుడు మైదానంలో మనం లేకపోతే మరింత బాధ కలుగుతుంది' అని కరుణ్ నాయర్ ట్వీట్ చేశాడు. ఈ పోస్టును ఇప్పటికే ఏకంగా 15 లక్షల మంది వీక్షించారు. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు కరుణ్ నాయర్ ట్రిబుల్ సెంచరీని గుర్తు చేస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలోనే అతడు ట్రిబుల్ సెంచరీ చేసి.. జట్టును గెలిపించాడు. ఇప్పుడు అతడు ఉండి ఉంటే కథ వేరేలా ఉండేదని పేర్కొంటున్నారు. కాగా కరుణ్ నాయర్ ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టాడు. దీంతో 8 ఏళ్లు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అయితే ఇంగ్లాండ్ పర్యటనలో నాలుగు మ్యాచ్‌ల్లో ఆడిన కరుణ్ నాయర్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇంగ్లాండ్‌తో 4 టెస్టుల్లో 25.62 సగటుతో 205 రన్స్ మాత్రమే స్కోరు చేశాడు. దీంతో అతడిని టెస్ట్ జట్టు నుంచి తప్పించారు సెలక్టర్లు. అయితే తనను టెస్ట్ జట్టు నుంచి తప్పించడంపై కరుణ్ నాయర్ విమర్శలు గుప్పించాడు. తాను మరో అవకాశం పొందేందుకు అర్హుడిని అని పేర్కొన్నాడు. కానీ వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌తో పాటు సౌతాఫ్రికాతో సిరీస్‌కు సైతం అతడిని ఎంపిక చేయలేదు.

## భారత వన్డే జట్టు ఎంపికపై అనిల్ కుంబ్లే ఫైర్



భారత సెలక్షన్ కమిటీ తీరును టీమిండియా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే విమర్శించాడు. నవంబర్ 30 నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో సంజూ శాంసన్‌ను ఎంపిక చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టులో ముగ్గురు వికెట్ కీపర్లకు చోటిచ్చి.. సంజూను మాత్రం ఎందుకు పక్కనపెట్టారని ప్రశ్నించాడు. టెస్టుల్లో ఆడుతున్నాడనే కారణంతో ధ్రువ్ జురెల్‌ను వన్డేలకు కూడా సెలక్ట్ చేయడం అస్సలు కరెక్ట్ కాదన్నాడు. 'సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం ఎంపిక చేసే భారత జట్టులో ఒక పేరు కచ్చితంగా ఉండాలని నేను అనుకున్నా. అతడు మరెవరో కాదు సంజూ శాంసన్. రెండేళ్ల క్రితం ఆడిన చివరి వన్డే మ్యాచ్‌లో అతడు సెంచరీ కొట్టాడు. కానీ ఆ తర్వాత కనుమరుగైపోయాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు కూడా సంజూను ఎంపిక చేయలేదు. అయినప్పటికీ సౌతాఫ్రికాతో సిరీస్‌కు ఎంపిక చేస్తారని భావించా. ఆడిన చివరి మ్యాచ్‌లో శతకం బాదిన ఆటగాడు జట్టులో చోటు కచ్చితంగా అర్హుడే' అని అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు వికెట్ కీపర్ బ్యాటర్లు కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో పాటు రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. సీనియర్ అయిన సంజూను కాదని.. ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడని జురెల్‌ను సెలక్టర్లు ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారింది. జురెల్ ఇప్పటి వరకు టీమిండియా తరఫున 9 టెస్టులు, 4 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 457, టీ20లలో 12 పరుగులు చేశాడు. మరోవైపు సంజూ శాంసన్ చివరి వన్డే మ్యాచ్ రెండేళ్ల క్రితం దక్షిణాఫ్రికాలో ఆడాడు. ఆ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అప్పటి నుంచి జట్టులో చోటు కోల్పోయాడు.

## బీసీసీఐ అత్యవసర మీటింగ్




రత క్రికెట్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే నవంబర్ 30వ తేదీన బీసీసీఐ పెద్దలు అత్యవసరంగా సమావేశం కాబోతున్నారట. స్వదేశంలో వరుసగా భారత జట్టు, సిరీస్ లు కోల్పోతున్న నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. భారత జట్టు బ్యాటింగ్ లైనప్ మార్చడం, అనవసర ప్రయోగాలు చేయడం, హర్షిత్ రాణా లాంటి ప్లేయర్లకు ఎక్కువగా అవకాశాలు ఇవ్వడంపై బీసీసీఐకి చాలా ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో గౌతమ్ గంభీర్ పై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నవంబర్ 30వ తేదీన గంభీర్ భవిష్యత్తుపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు. అతని చేత రాజీనామా చేయించి, కొత్త కోచ్ ను నియామకం చేసే యోచనలో బీసీసీఐ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ భారత జట్టు హెడ్ కోచ్ పదవికి గౌతమ్ గంభీర్ రాజీనామా చేస్తే, అతని స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ బాధ్యతలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భారత్‌దే మహిళల కబడ్డీ ప్రపంచకప్


ప్రపంచ వేదికపై భారత మహిళల కబడ్డీ జట్టు సత్తా చాటింది. స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ప్రపంచకప్‌ను గెలుచుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ 35–28తో చైనీస్ తైపీని ఓడించింది. ఈ పోరు ఉత్కంఠభరితంగా సాగినా.. బలమైన డిఫెన్స్, దూకుడైన



ఆటతో భారత్ పైచేయి సాధించింది. ముఖ్యంగా ఆఖర్లో ట్యాక్లింగ్‌లో అదరగొట్టి విజయాన్ని సొంతం చేసుకుంది. సంజు దేవి, పుష్ప రాణా, చాంపా థాకూర్, భావ్నా థాకూర్, సాక్షి శర్మ జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించారు. రీతూ నేగి సారథ్యంలోని భారత్.. ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా టైటిల్ నిలబెట్టుకోవడం విశేషం. 11 దేశాలు పోటీపడిన ఈ టోర్నీలో గ్రూప్ దశలో థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, జర్మనీ, ఉగాండాపై ఘన విజయాలు అందుకున్న భారత్.. సెమీస్‌లో 33–21తో ఇరాన్‌ను ఓడించింది. ఈ ఏడాది భారత్ సాధించిన రెండో పెద్ద విజయమిది. ఈ మార్చిలో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది.

## స్మృతి పెళ్లి వాయిదా.. పలాష్ సోదరి షాకింగ్ పోస్ట్

పలాష్ ముచ్చల్, స్మృతి మంధాన వివాహం ... మంధాన తండ్రికి గుండెపోటు వచ్చింది.దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ తరుణంలోనే స్మృతి మంధాన వివాహం వాయిదా పడింది. ఇక ఇవాళ పలాష్ కూడా అస్వస్థతకు గురై, ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడని ప్రచారం సాగుతోంది. దీంతో ఈ న్యూస్ కూడా వైరల్‌గా మారింది. ఈ పరిణామాలు జరుగుతున్న



నేపథ్యంలో స్మృతి తండ్రికి ఈ పెళ్లి ఇష్టం లేదని, అందుకే ఇలా ఆనారోగ్యం డ్రామాలు ఆడుతున్నట్లు కొంత మంది ప్రచా రం చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో స్మృతి మంధానతో వివాహం వాయిదా పడడంపై పలాష్ ముచ్చల్ సోదరి పాలక్ కీలక ప్రకటన చేశారు. ఇలాంటి విపత్కర సమయంలో తమ కుటుంబాల గోప్యతకు గౌరవం ఇవ్వాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఆదివారం ఉదయం స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ కు హార్ట్ ఎటాక్ రావడంతో పెళ్లి వాయిదా వేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఇదే నిజమన్నారు. కానీ కొంతమంది రకరకాల వార్తలు వైరల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పరిస్థితి కుదుటపడే వరకు ఎలాంటి తప్పుడు సమాచారం వైరల్ చేయకండని కోరారు.

# చక్కని ఆరోగ్యం

## పాలిష్ బియ్యం తింటే ఇంత ప్రమాదమా?

ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి బియ్యమే ప్రధాన ఆహారం. ఎన్ని రకాల ఆహారాలు తిన్నప్పటికీ, అన్నం తిన్నట్టుగా ఉండదు ఎక్కువ మందికి అయితే బియ్యం అన్నగానే, అందరికీ తెల్లగా పాలిష్ చేసిన బియ్యమే గుర్తుకు వస్తుంది. బియ్యాన్ని యంత్రాల్లో అనేక మార్లు పాలిష్ చేసి మీద ఉండే పొట్టు ను పూర్తిగా తొలగించేస్తారు. దీంతో బియ్యం తెల్లగా మారి మెరుస్తుంది. అయితే, వాస్తవానికి ఇలా పాలిష్ చేసిన బియ్యాన్ని తినడం మంచిది కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలిష్ చేసిన బియ్యం తినడం వల్ల శరీరానికి తగినంత విటమిన్ బి1 (థయామిన్) అందదు. దీంతో బెరి బెరి వ్యాధి వస్తుంది.



దీంతో నాడీ వ్యవస్థ, గుండె పనితీరు మందగిస్తుంది. పాలిష్ చేసిన బియ్యంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో షుగర్ లెవెల్స్ పెంచుతాయి. తద్వారా ఈ బియ్యం ఎక్కువగా తింటే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. పాలిష్ బియ్యంలో ఫైబర్ చాలా తక్కువగా ఉంటుంది. తద్వారా సరిగా జీర్ణం కాదు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.పాలిష్ బియ్యం తింటే ఆకలి ఎక్కువగా ఉంటుంది. వీటిలో ఫైబర్ లోపించడం వల్ల ఎంత తిన్నా కడుపు నిండినట్లుగా ఉండదు. దీంతో ఆకలి ఎక్కువగా ఉంటుంది. దీంతో జంక్ ఫుడ్ తిని బరువు పెరుగుతారు. పైగా, పాలిష్ చేసిన బియ్యంలో పోషకాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇవి కీళ్లకు సరైన పోషణ అందించవు. తద్వారా కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. పాలిష్ బియ్యం రెగ్యులర్‌గా తినేవారిలో కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇదే కొనసాగితే చేతులు, కాళ్లు స్పర్శ కోల్పోయే ప్రమాదం ఉంది. పాలిష్ బియ్యం తింటే శరీర బలానికి కావాల్సిన పోషకాలు సరిగా అందవు. దీంతో నడవడంలో ఇబ్బందిగా ఉంటుంది. నాడీ వ్యవస్థ, కండరాల కదలికలు మందగిస్తాయి. పాలిష్ చేసిన బియ్యం ఎక్కువగా తింటే మానసిక ఆరోగ్యంపై నెగిటివ్ ప్రభావం పడుతుంది. సరైన పోషణ అందక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. పాలిష్ చేసిన బియ్యం ఎక్కువగా తింటే శ్వాస సంబంధ సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది. బాడీలో ఇంఫ్లమేషన్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది.

## కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకితే శరీరంలో కనిపించే లక్షణాలు

మానవ శరీరంలో ప్రధాన అవయవం కాలేయం. మనిషి ఆరోగ్యం మొత్తం కాలేయంపై ఆధారపడి ఉంటుంది. టాక్సిన్లు తొలగించడం, జీర్ణక్రియకు సాయపడటం, రక్తాన్ని క్లీన్ చేయడం వరకు ఎన్నో విధుల్ని కాలేయం నిర్వహిస్తుంది.కాలేయం సరిగ్గా పనిచేయకపోడవం, దాని సంబంధిత వ్యాధుల కారణంగా ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది.ప్రస్తుత జీవనశైలి కారణంగా చాలా మంది కాలేయాలు అనారోగ్యానికి గురవుతున్నాయి. చెడు ఆహారపు అలవాట్లు, మద్యపానం కాలేయ పనితీరును ప్రభావితం చేస్తున్నాయి. దీంతో లివర్ ఇన్ఫెక్షన్, తీవ్రమైమ అనారోగ్యంగా అభివృద్ధి చెందుతుంది. లివర్ పూర్తిగా దెబ్బతినకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లివర్ ఇన్ఫెక్షన్‌ను చాలా మంది నిర్లక్ష్యం చేస్తారు. శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలతో లివర్ ఇన్ఫెక్షన్‌ను గుర్తించవచ్చు. లేదంటే లివర్ సిర్రోసిస్, హెపటైటిస్, లివర్ డ్యామేజ్ వంటి ప్రమాదాల్ని పెంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కావడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాంటి లివర్‌కి ఇన్ఫెక్షన్ సోకితే.. ఆహారం సరిగ్గా జీర్ణం అవ్వదు. దీంతో ఆకలి లేకపోవడం, సరిగ్గా తినకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీకు ఎటువంటి కారణంగా ఆకలి లేకపోతే వెంటనే అలర్ట్ అవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోవాలి. కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకితే చర్మంపై దురద, దద్దుర్లు, మంట వంటివి కనిపిస్తాయి. మీరు క్రమం తప్పకుండా పరిశుభ్రత పాటించినప్పటికీ దురదను అనుభవిస్తే అలర్ట్ అవ్వండి. ఎటువంటి కారణం లేకుండా చర్మంపై దద్దుర్లు, దురద ఏర్పడితే.. ఇది అనారోగ్యకరమైన కాలేయానికి సంకేతం కావచ్చు. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే జీర్ణక్రియ సరిగ్గా జరగదు. దీంతో వాంతులు, వికారం వంటి సమస్యలు ఏర్పడుతాయి. ఆహారం లేదా ఏదైనా పానీయం సరిగ్గా జీర్ణం కాకపముందే వాంతులు చేసుకోవచ్చు. మీరు కూడా ఈ లక్షణాన్ని గమనిస్తే వెంటనే అలర్ట్ అవ్వండి. వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోండి. కాలేయ ఇన్ఫెక్షన్లు ఎటువంటి స్పష్టమైన కారణం లేకుండానే తరచూ జ్వరానికి కారణమవుతాయి. ఈ ఇన్ఫెక్షన్ శరీరానికి క్రిములతో పోరాడే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. దీని వల్ల పదే పదే జ్వరాలు వస్తాయి.లివర్ ఇన్ఫెక్షన్లు తీవ్రమైన అలసటకు కారణమవుతాయి. ఈ ఇన్ఫెక్షన్ శరీర శక్తిని తగ్గిస్తుంది. చిన్న చిన్న పనులు చేసిన తర్వాత కూడా అలసటకు కారణమవుతుంది. వివరించలేని అలసట లివర్ ఇన్ఫెక్షన్‌కు సంకేతం కావచ్చు. కాలేయ ఇన్ఫెక్షన్లు శరీరంలోని బిలిరుబిన్ సమతుల్యతను దెబ్బతీస్తాయి. దీని వల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారితే వెంటనే వైద్యుణ్ని సంప్రదించండి. కాలేయ ఇన్ఫెక్షన్ మూత్రం రంగులో మార్పులకు కారణమవుతుంది. ఇన్ఫెక్షన్ వల్ల మూత్రం ముదురు పసుపు రంగులో వస్తుంది.



## గర్భిణులకు ఉప్పు ఎంత తినాలి?

గర్భం దాల్చినప్పటి నుంచి ఆహారం విషయంలో మహిళలు అపారమైన జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా ఉప్పు తీసుకోవడం గురించి చాలా మందికి సందేహాలు వస్తాయి. కొందరు 'ఉప్పు ఎక్కువ తింటే బిడ్డకు మంచిది' అని భ్రమ పడితే, మరికొందరు భయంతో దాదాపు ఉప్పు లేకుండానే భోజనం చేస్తారు. నిజానికి రెండూ తప్పు! గర్భిణీ స్త్రీ రోజువారీ ఉప్పు తీసుకోవలసిన ఖచ్చితమైన మోతాదు ఉంది. ప్రముఖ గైనకాలజిస్టులు, పోషకాహార నిపుణుల సూచన ప్రకారం గర్భిణీలు రోజుకు 3.8 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదు. ఇది సుమారు * టీస్పూన్‌కు సమానం. అత్యవసర పరిస్థితుల్లో



(ఉదా: వేసవిలో ఎక్కువ చెమట పట్టినప్పుడు) గరిష్ఠంగా 5.8 గ్రాముల వరకు (సుమారు ఒక టీస్పూన్) మాత్రమే అనుమతించబడుతుంది. ఈ లిమిట్‌ను దాటితే శరీరంలో సోడియం అధికమవుతుంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే చేతులు, కాళ్లు, ముఖం వాపు (ఎడిమా) ఏర్పడుతుంది. రాత్రిపూట తరచూ మూత్రానికి లేవాల్సి వస్తుంది. అతి ముఖ్యమైన ప్రమాదం ఏమిటంటే రక్తపోటు ఒక్కసారిగా పెరిగి ప్రీ-ఎక్లాంప్సియా వచ్చే అవకాశం ఉంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణానికే ముప్పు కలిగిస్తుంది. కాబట్టి గర్భిణీ సోదరీమణులారా... ఉప్పు తక్కువ కాదు, ఎక్కువ కాదు - ఖచ్చితంగా 3.8 గ్రాముల లోపే తీసుకోండి. పచ్చళ్లు, ప్రాసెస్డ్ ఫుడ్స్, పొటాటో చిప్స్, అచ్చార్లలో దాచిన సోడియం మోతాదును కూడా లెక్కలో పెట్టుకోండి. మీ డాక్టర్ సలహాతోనే ఉప్పు పరిమాణాన్ని నిర్ణయించుకోండి - ఇదే మీ బిడ్డ ఆరోగ్య రక్షణకు మొదటి అడుగు!

## నకిలీ నల్లమిరియాల్ని గుర్తించడం ఎలా?

ఈ రోజుల్లో కల్తీరాయులు రెచ్చిపోతున్నారు. అనేక నకిలీ ఉత్పత్తులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. వీటిని గుర్తించడం చాలా కష్టంగా మారింది. బియ్యం నుంచి కూరగాయల వరకు ప్రతిదానిలోనూ కల్తీ సర్వసాధారణం అయిపోయింది.మార్కెట్లో జరిగే నకిలీ గురించి మనం రోజూ వార్తల్లోనే చూస్తూనే ఉన్నాం. ఇక వంటలకు, బిర్యానీలకు స్పెషల్ రుచి అందించే సుగంధ ద్రవ్యాల్ని కూడా కల్తీ చేస్తున్నారు. సుగంధ ద్రవ్యాల్లో నల్ల మిరియాలకు ప్రత్యేక స్థానం ఉంది. నల్ల మిరియాలకు వంటలకు రుచిని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, నకిలీ మిరియాలు తింటే ఆరోగ్యం కాస్తా పాడవుతుంది. నల్ల మిరియాల కల్తీని గుర్తించడం చాలా కష్టం. నకిలీ, నిజమైన నల్ల మిరియాల మధ్య వ్యత్యాసం ఖచ్చితంగా తెలుసుకోవాలి. లేదంటే ఆ తర్వాత చింతించాల్సి ఉంటుంది. మిరియాల్లో ఎండిన బొప్పాయి గింజలతో పాటు ఇంకొన్ని గింజల్ని కలుపుతున్నారు. వీటిని గుర్తించకపోతే ఆరోగ్యం దెబ్బతింటుంది.

ఇంట్లోనే కొన్ని చిట్కాల ద్వారా నకిలీ నల్ల మిరియాల్ని గుర్తించవచ్చు. నల్ల మిరియాల్ని లాభం కోసం కల్తీ చేస్తున్నారు. చౌకగా దొరికే ఎండిన బొప్పాయి గింజలతో నల్ల మిరియాల్ని కల్తీ చేస్తున్నారు. ఇందుకోసం పండిన బొప్పాయిల్ని కోసి.. అందులోని గింజల్ని కడిగి ఎండబెడతారు. పూర్తిగా ఎండినప్పుడు అవి నల్లగా మారి నల్ల మిరియాల మాదిరిగా కనిపిస్తాయి. ఈ ఎండిన బొప్పాయి గింజలు చాలా చవకైనవి. ఇక, లేత గోధుమ రంగు లేదా నిస్తేజమైన బొప్పాయి గింజల్ని నిజమైన నల్ల మిరియాల్లా కనిపించడానికి రంగులు వేస్తారు. వీటిని తింటే ఆరోగ్యం పాడవుతుంది. కొన్ని చిట్కాలతో నకిలీ నల్ల మిరియాల్ని గుర్తించవచ్చు. నల్ల మిరియాల స్వచ్ఛతను పరీక్షించడానికి ఇది సులభమైన మార్గం. ఇందుకోసం ఒక గ్లాసు నీరు తీసుకొని ఒక టీస్పూన్ నల్ల మిరియాల గింజల్ని అందులో వేయండి. నిజమైన నల్ల మిరియాల బరువు తక్కువగా ఉంటుంది, కాబట్టి అవి ఉపరి తలంపై తేలుతాయి. అయితే, నకిలీ లేదా కల్తీ నల్ల మిరియాల గింజలు నీటిలో మునిగిపోతాయి. ఎందుకంటే బొప్పాయి గింజలు నల్ల మిరియాల గింజల కంటే ఎక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. ఇందుకోసం మీ అరచేతిలోకి కొన్ని నల్ల మిరియాల్ని తీసుకోండి. ఆ తర్వాత వాటిని సున్నితంగా రుద్దండి. రుద్దిన తర్వాత నల్ల మిరియాలు నిజమైనవి అయితే.. వాటి నుంచి బలమైన, ఘాటైన వాసన వస్తుంది. ఇది నల్ల మిరియాల లక్షణం. మిరియాల గింజలు వాసన లేకుండా ఉంటే.. లేదా మట్టి వాసన వస్తుంటే.. అవి పాతవి లేదా కల్తీ అయి ఉండొచ్చు. నల్ల మిరియాల్ని తరచుగా మినరల్ ఆయిల్ లేదా గ్రీజుతో కల్తీ చేస్తారు. దీంతో అవి మెరుస్తూ, తాజాగా కనిపిస్తాయి.





డయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ లేదా బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగా ఉన్నప్పుడు వచ్చే వ్యాధి. ఈ రోజుల్లో జీవనశైలి కారణంగా ఈ వ్యాధి వస్తుంది. దేశంలో కోట్లాది మంది ఈ వ్యాధితో బాదపడుతున్నారు.తల్లిదండ్రులకు డయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమకు దూరంగా ఉండటం, ఊబకాయం మొదలైనవి డయాబెటిస్‌కి కారణాలు. ఇక, షుగర్ ఉన్నవారు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే కుదరదు. ఏదైనా తినకూడనది తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతంగా పెరుగుతాయి. ఇంకా, డయాబెటిస్ రోగులకు ఓ డౌట్ ఉంటుంది. అందరు ఎంతో ఇష్టపడే ఊరగాయ పచ్చళ్లు మేం తినొచ్చా అని. ఈ విషయంలో డాక్టర్ కిరణ్ గంగా క్లారిటీ ఇచ్చారు. ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో డయాబెటిస్ రోగులు పచ్చళ్లు తినొచ్చా, తింటే ఏమవుతుంది? రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా అన్న విషయాలపై క్లారిటీ ఇచ్చారు. షుగర్ రోగులు ఊరగాయలు తినాలనుకుంటే ఎలా తినాలో కూడా ఆయన చెప్పారు. ఆహారం రుచిగా అనిపించకపోతే.. మనలో చాలా మంది ఊరగాయను వేసుకుని తింటుంటాం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఊరగాయ అంటేనే చాలా మంది నోళ్లల్లో నీళ్లు ఊరతాయి. మామిడి, ఉసిరి, టమాటా, అల్లం, పండు మిర్చి, కాకర కాయ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పచ్చళ్లు మన ఇళ్లల్లో తయారు చేసుకుంటారు.

## షుగర్ ఉన్నవాళ్లు ఊరగాయ పచ్చళ్లు తినొచ్చా!

ఊరగాయల్లో పేగులకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉంటుందని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే, డయాబెటిస్ రోగుసు ఊరగాయలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయని నమ్ముతారు. ఇందులో నిజమెంత? ఊరగాయలు మంచి పులియబెట్టిన ఆహారం అని డాక్టర్ అంటున్నారు. కానీ వాటిలో చాలా ఉప్పు అంటే సోడియం, నూనె ఉంటాయి. సాధారణంగా ఊరగాయలు తినేటప్పుడు.. ఇతర ఆహార పదార్థాల్లో ఉప్పు తినడం ఆపరు. దీంతో.. ఊరగాయతో పాటు ఇతర ఆహారాలు తినడం వల్ల ఎక్కువ ఉప్పును తీసుకుంటాం. పాత రోజుల్లో అన్నం లేదా చపాతీలో ఊరగాయ తినేవాళ్లు. అయితే, ఈ రోజుల్లో చిప్స్ , పాపడ్, కూరలు, వేయించిన ఆహారాలతో పాటు ఊరగాయలు తీసుకుంటున్నారు. దీంతో, గతంలో కంటే ఎక్కువగా ఉప్పును తీసుకుంటున్నారు. దీంతో శరీరంలో ఉప్పు శాతం చాలా ఎక్కువైపోతుంది. ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. కానీ, చాలా మంది దీని లైట్ తీసుకుంటారు.



## ఈ ఆయుర్వేద నీరు తాగండి డైజెషన్ ప్రాబ్లమ్స్ అన్నీ సాల్వ్

తిన్న ఆహారం జీర్ణమవ్వకపోవడం, అజీర్ణంగా అనిపించడం, కడుపునొప్పి, మలబద్ధకం ఇతర సమస్యలన్నీ నేడు కామన్ అయిపోయాయి. వీటిని దూరం చేసుకోవడానికి మెడిసిన్ వాడుతుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద చిట్కాలు పనిచేస్తాయి. అలాంటి ఓ చిట్కా గురించి షేర్ చేసుకుంటున్నారు లైఫ్‌స్టైల్ కోచ్ అను త్రిపాఠి. ఇంట్లోని పదార్థాలతోనే తయారు చేసే ఓ ఆయుర్వేద వాటర్ జీర్ణ సమస్య కుండా, దీనిని

తీసుకోవడం వల్ల మూడ్ మారుతుంది. మానసిక సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. డిప్రెషన్, యాంగ్జైటీ వంటి సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి. కాఫీ, టీలు తాగే బదులు ఇలాంటి నీరు తాగడం చాలా మంచిది.

లైన ప్రతీ ఒక్క సమస్యని దూరం చేస్తాయి. మరి అలాంటి ఆయుర్వేద డ్రింక్‌ని ఎలా తయారుచేయాలో తెలుసుకోండి. కావాల్సిన పదార్థాలు: 2 రెమ్మల కుంకుమపువ్వు/ నల్లమిరియాలు ఒకటి చొప్పున/ గ్లాసు గోరువెచ్చని నీరు ఏం చేయాలి. గోరువెచ్చని నీటిలో కుంకుమపువ్వు, ఓ నల్ల మిరియాల్ని నలగ్గొట్టి గోరువెచ్చని నీటిలో వేసి రాత్రంతా అలానే ఉంచండి. ఈ నీటిని ఉదయాన్నే పరగడపున తీసుకోవాలి. టీ, బ్రేక్‌ఫాస్ట్ కంటే ముందుగా తీసుకోవాలి. ఇది హెర్బల్ డ్రింక్‌లా తీసుకోవచ్చు. దీని వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, కుంకుమపువ్వు, నల్ల మిరియాలు రెండు కూడా వేడిని పెంచే గుణాలని కలిగి ఉంటుంది. కాబట్టి, మోతాదులోనే తీసుకోవాలి. ఈ కాంబినేషన్ డ్రింక్ చాలా సమస్యల్ని దూరం చేస్తుంది. *, హార్మోనల్ సమస్యలు తగ్గుతాయి.అలానే అగ్నిని ప్రేరేపిస్తుంది. దీంతో బ్లోటింగ్ వంటి సమస్యలు తగ్గుతుంది.మెటబాలిజం పెరుగుతుంది.స్కిన్‌కి ఎలా హెల్ప్ చేస్తుంది.ఈ డ్రింక్ తాగడం వల్ల బ్లడ్ సర్క్యులేషన్ పెరుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది.కుంకుమపువ్వులోని యాంటీ ఆక్సిడెంట్స్ కారణంగా పిగ్మెంటేషన్, యాక్నే వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.ఎలాంటి క్రీమ్స్, లోషన్స్ లేకుండా స్కిన్ నేచురల్‌గానే గ్లోగా మారాలంటే ఈ డ్రింక్ బాగా హెల్ప్ చేస్తుంది. నల్ల మిరియాల్లోని గుణాలు బాడీకి కుంకుమపువ్వు అబ్జార్బ్ అయ్యేలా చేస్తుంది. అతేకా





# సినిమా

## నేను మోసగత్తెని కాదు..



ఒకప్పటి హీరోయిన్ సోనాలి బింద్రే అందరికీ సుపరిచితమే. టాలీవుడ్ స్టార్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించిన ఈ అందాల తార..ఇండ స్ట్రీకి దూరం అయింది. 2018లో క్యాన్సర్ రావడంతో చికిత్స తీసు కునేందుకు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. చివరగా.. బాలీవుడ్ చిత్రంలో కనిపించింది. ఇక అప్పటినుంచి క్యాన్సర్‌కు చికిత్స తీసుకుం టున్న ఆమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ పలు విషయాలను అభిమానులతో పంచు కుంటుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాలి క్యాన్సర్‌కు ప్రకృతి వైద్యం ఉపయోగపడుతుందని చెప్పి ట్రోల్స్‌కు గురవుతోంది. ఈ కామెంట్లను కొందరు వైద్యులు తప్పుపడుతున్నారు. అవి కాస్త వివాదానికి దారితీశాయి. తాజాగా, ఈ విషయంపై సోనాలి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ ఓ పోస్ట్ ద్వారా వివరణ ఇచ్చింది. ఒనేను ఎప్పుడూ డాక్టర్‌ని అని చెప్పలేదు. అలాగే మోసగత్తేని కూడా కాదు.. కానీ క్యాన్సర్ వస్తే నరకం అను భవించాను. దాని వల్ల కలిగే భయం, నొప్పి బాధ అన్ని తెలుసు కాబట్టి మీ అందరికీ చెప్పాను. క్యాన్సర్లు అన్నింటికి ఒకే లాంటి లక్షణాలు కనిపించవు. చికిత్స కూడా వేరుగానే ఉంటుంది. నా అనుభవాలను పంచుకుంటూ నేను తీసుకున్న వైద్యం గురించి చెబితే ట్రోల్ చేస్తున్నారు. నా వాటిని అంగీకరించమని పాటించమని మీకు చెప్పలేదు. ప్రతి వ్యక్తి తమకు సరైన సురక్షి తమైన విధానాలనే పంచుకోవాలని కోరుకుం టున్నా. నేను నా ప్రయాణాన్ని నిజాయితీగా మీతో చెప్పాను కానీ మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ఉద్దేశం నాకు లేదు. నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకో కండి. నా బాధను చెప్పాను కానీ మీరు కూడా ప్రకృతి వైద్యం తీసుకోమని అనలేదు'' అని రాసుకొచ్చింది. దీంతో ఈ వివాదా నికి కాస్త చెక్ పడినట్లు అయింది.

## నేను తప్పు చేయలేదు



యంగ్ బ్యూటీ కీర్తి సురేష్ 'మహానటి'సినిమాతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులను మంత్ర ముగ్ధులను చేసింది. అంతేకాకుండా నేషనల్ అవార్డు కూడా దక్కించుకున్న ఆమె తన నటనతో ఎంతో మంది ప్రశంసలు పొందింది. ఈ సినిమాతో కెరీర్‌లో ఎక్కడికో వెళ్తాను అనుకున్న కీర్తి సురేష్ ఊహించని అనుభవం ఎదురైంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి ఈ విషయాలు పంచుకుంది. ఒమహానటి తర్వాత ఇండస్ట్రీలో నా మీద అంచనాలు చాలా పెరిగిపో యాయి. దీంతో నాకు అవకాశాలు వస్తాయని అనుకున్నాను. కానీ ఒక ప్రత్యేక మైన పాత్రలోనూ నన్ను ఊహించడం ప్రారంభించారు. అందుకే కమర్షియల్ సినిమాల్లో తీసుకోలేదు. మహానటి తరహా పాత్రలో పరిమితం చేసి చూడటం మొదలెట్టారు. 'మహా నటి' విడుదల తర్వాత దాదాపు 6 నెలల పాటు నాకు అవకా శాలు రాలేదు. ఎవరైె కథ చెప్పలేదు. అయినా నేను నిరాశ చెందలేదు. ఎందుకంటే నేను తప్పు చేయలేదు కాబట్టి అవకా శాలు రాకపోయినా బాధపడలేదు. సానుకూలంగా తీసుకుని ఆ గ్యాప్‌ను మేకోవర్ కోసం ఉపయోగించాను. అవకాశాలు రాలేదని ఎక్కడ వెనుకడుగు వేయకుండా ప్రయత్నించి స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుని నా రేంజ్‌ను పెంచుకున్నా'' అని చెప్పుకొచ్చింది. కాగా.. ప్రస్తుతం కీర్తి సురేష్ రివాల్వర్ రీటా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రం నవంబర్ 28న థియేటర్స్‌లోకి రానుంది.

## ప్రేక్షకులకు మనసైతే కనక వర్షమే



వాడిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ట్రాజెడీ క్లైమాక్స్, హెవీ ఎమోషన్స్ ఉన్నప్పటికి రాజు వెడ్స్ రాంబాయి ఇంత స్పందన దక్కించుకోవడం విశేషమే. రాజు వెడ్స్ రాంబాయిలో ఒక పాటుంది. నీ మీద నాకు మనసాయెనే అంటూ హీరోయిన్ ని ఉద్దేశించి హీరో పాడతాడు. ఇది ఇప్పుడీ సినిమా ఫలితా నికి కూడా సరిగ్గా అన్వ యించుకోవచ్చు. పెద్దగా అంచనాలు లేకుండా తక్కువ హైప్ తో రిలీజైన ఈ మూవీ కేవలం మూడు రోజులకే ఏడు కోట్ల గ్రాస్ దాటేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. మొదటి రోజు కన్నా శని ఆదివారాల కలెక్షన్లు ఎక్కువగా ఉండటం ఊహించని పరిణామం. తొమ్మిదికి పైగా సినిమాలతో పోటీ ఉన్నప్పటికీ రాంబాయి రాజుల ప్రేమకథ ఇంతగా ఆడియన్స్ కి కనెక్ట్ కావడం చూస్తే ప్రేక్షకులకు మనసైతే కనకవర్షం ఖాయమే అని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా నైజామ్ లో రాజు వెడ్స్ రాంబాయి దూకుడు మాములుగా లేదు. హైదరా బాద్ ఒకటే కాదు కరీంనగర్, ఆదిలాబాద్ లాంటి చోట్ల కూడా వసూళ్లు పెద్ద ఎత్తున ఉన్నాయని ట్రేడ్ రిపోర్ట్స్. ఆంధ్రప్రదేశ్ లో ఇంత స్పీడ్ లేనప్పటికీ మెయిన్ సెంటర్లలో చెప్పుకోదగ్గ నెంబర్లు నమోదవుతున్నాయి. గతంలో బలగంకు ఏపీలో ఎదురైన నేటివిటీ సమస్య ఇప్పుడీ రాంబాయికు కూడా వచ్చినట్టు కనిపిస్తోంది. బ్రేక్ ఈవెన్ రెండో రోజే దాటేయడంతో నిర్మాతలు లాభాల్లోకి వెళ్లిపోయారు. రేపు విజయ్ దేవరకొండ గెస్టుగా సక్సెస్ మీట్ చేసే ప్లాన్ లో ఉన్నారు. లిటిల్ హార్ట్స్ కి ఇదే స్ట్రాటజీ

## ఆంధ్రకింగ్ కథకి రియల్ లైఫ్ స్ఫూర్తి?

గురువారం విడుదల కాబోతున్న ఆంధ్రకింగ్ తాలూకా మీద రామ్ తో పాటు బయ్యర్లు, థియేటర్ వర్గాలు అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత రెండు మూడు వారాలుగా సాలిడ్ గా చెప్పుకునే బ్లాక్ బస్టర్ ఏదీ లేకపోవడంతో సరైన హిట్ ఇస్తాదని రామ్ మీద నమ్మకం పెట్టుకు న్నారు. ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి లాంటివి వసూళ్లు తెచ్చినప్పటికీ అన్ని ఏరియాల నుంచి యునానిమస్ గా ఒకే రిపోర్ట్స్ తెచ్చుకోలేదు. కాకపోతే నిర్మాతలకు బ్రేక్ ఈవెన్ దాటించడంతో పాటు లాభాలు వచ్చేలా చేయడంలో సక్సెసయ్యాయి. ఇప్పుడు ఆంధ్రకింగ్ కనక క్లిక్ అయితే ఏపీ తెలంగాణ సంబంధం లేకుండా హాళ్లు ఫుల్ అవుతాయి. ఇక అసలు విషయానికి వస్తే ఆంధ్రకింగ్ తాలూకా ఒక నిజ జీవిత సంఘటన ఆధారంగా దర్శకుడు మహేష్ బాబు రాసుకున్నట్టు ఇన్ సైడ్ టాక్. తమిళనాడు స్టార్ హీరోకు ఒక అభిమాని గొప్ప సహాయం చేసిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని స్టోరీ అల్లుకున్నట్టు వినికిడి. ఆ హీరో ఎవరు, ఆ ఇన్సి డెంట్ ఏంటనే వివరాలు ఇప్పుడు చెప్పడం భావ్యం కాదు కానీ ఈ బ్రైడ్ ఏదైతే ఉందో ఇది అందరి అభిమానులకు కనెక్ట్ కావడం ఖాయమంటున్నారు. సినిమా విజయంలో ఇదే కీలకం కానుందట. రామ్ – ఉపేంద్ర మధ్య జరిగే సన్నివేశాలు ఎక్కడో టచ్ కావడం ఖాయమంటు న్నారు. అందుకే రామ్ లో ఇంత కాన్ఫిడెన్స్ కాబోలు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించిన ఆంధ్రకింగ్ తాలూకాకు వివేక్ మెర్విన్ ఇచ్చిన పాటలు ఆల్రెడీ వర్కౌట్ అయ్యాయి.



ముఖ్యంగా మెలోడీ సాంగ్స్ గురించి సంగీత ప్రియులు ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. ఆపై వారం అఖండ 2 వస్తున్న నేపథ్యంలో ఆంధ్రకింగ్ తాలూకాకు పాజిటివ్ టాక్ రావడం చాలా అవసరం. తెచ్చుకుంటే కనక రామ్ ఈజీగా ఫ్యామిలీ ఆడియన్స్ ని థియేటర్లకు లాగుతాడు.

## హీరో అజిత్‌కు మరో గౌరవం..

సినిమా హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న తమిళ స్టార్ అజిత్ కుమార్, రియల్ లైఫ్‌లో కూడా తన ప్రతిభను నిరూపిస్తున్నారు. నటనతో పాటు ప్రొఫెషనల్ కార్ రేసర్‌గా కొనసాగుతున్న




అజిత్‌కి అంతర్జాతీయ స్థాయిలో మరో గౌరవం లభించింది. కార్ రేసింగ్ రంగంలో ఆయన చూపిన ప్రతిభ, క్రీడాస్ఫూర్తి, అలాగే భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయి ట్రాక్స్‌లో పెంచినం దుకు 'జెంటిల్మెన్ డ్రైవర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డుతో ఫిలిప్ చారియోల్ మోటార్స్పో ర్ట్స్ గ్రూప్ సత్కరించింది. ఇటలీలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలో అజిత్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఓ మోటార్స్పోర్ట్స్ గ్రూప్ సీఈఓ స్టెఫాన్ రాటెల్ అవార్డును అందజేశారు. అజిత్ మోటార్‌స్పోర్ట్స్ పట్ల పుట్టుకతో ఉన్న ఆసక్తిని కొనసాగిస్తూ, అనేక అంతర్జాతీయ రేసింగ్ ఈవెంట్లలో పాల్గొన్న విషయం తెలిసిందే. సినిమా షూటింగ్స్‌కి మధ్యలో కూడా ట్రైనింగ్‌కి సమయాన్ని కేటాయిస్తూ, ఆయన తన రేసింగ్‌పై ఉన్న అంకితభావాన్ని నిరూపిస్తున్నారు. ఈ అవార్డు అజిత్ ప్రతిభకు, ఆయన క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. అభిమానులు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువె త్తిస్తున్నారు.

## పిల్లలను కనొద్దు, తిప్పలు పడొద్దు..

టాలీవుడ్ స్టార్ నటి మంచు లక్ష్మి గురించి ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదు. మోహన్ బాబు కూతురుగా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మంచు లక్ష్మి, ఆ తర్వాత తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాలు చేయడమే కాకుండా నిత్యం సోషల్ మీడియా లో ఏదో ఒక అంశంపై హాట్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అయితే లేటెస్ట్ గా పిల్లలను కనడంపై మంచు లక్ష్మి బాంబు పేల్చారు. పిల్లలను కనాలని అనుకుంటే కనేయండి, కానీ ఎవరో బలవంతం చేశారని అస్సలు కనకూడదని సూచనలు చేసింది. పిల్లల విషయంలో పక్క వాళ్ళ మాటలు అస్సలు వినకూడదని తెలిపింది. ఓపిక, ఆర్థికంగా బలంగా లేకపోతే పిల్లలను అస్సలు కనకూడదని పేర్కొన్నారు కొద్దీ, ఒక్కరి దని వివరిం కష్టపడితేనే ఉంటార పిల్లలను ఐపాడ్స్ తో కాలంలో చాలా రు ఆమె



మంచు లక్ష్మి. పిల్లలు పెరిగే ఆదాయం అస్సలు సరిపో వారు. భార్యా భర్తలిద్దరూ పిల్లలు సంతోషంగా న్నారు. ఈ కాలం చూస్తే భయమేస్తోందని, పిల్లలు పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పిల్లలను పెంచడం కష్టమేనని తేల్చి చెప్పా మంచు లక్ష్మి. దీంతో చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారా యి.

## రాజుగారు సౌండ్ చేయడం లేదెందుకు?

ఎంత పోటీ ఉన్నా సరే సంక్రాంతికి వచ్చే తీరతాం అని శపథం చేసిన సినిమాల్లో అనగనగా ఒక రాజు ఉంది. నవీన్ పొలిశెట్టి హీరోగా మారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఎంటర్ టైనర్ జనవరి 14 డేట్ ఎప్పుడో వేసుకుంది. దానికి తగ్గట్టే పండగలకు పబ్బాలకు నవీన్ వీడియో కంటెంట్ రూపంలో ఏదో ఒక హడావిడి చేస్తూనే వచ్చాడు. అవి రీచ్ అయ్యాయి కూడా.

ర్లతో ఇంటర్వ్యూ చేయడం ద్వారా వీడియోలో కని పించారు కానీ డైరెక్ట్ కాంటాక్ట్ నో. సో రాజుగారు గురించి క్లారిటీ రావాలంటే ఇంకొద్ది రోజులు ఆగాల్సి వచ్చేలా ఉంది. అనుమానం లేకుండా రాజా సాబ్ జనవరి 9 రావడం ఫిక్స్ అయిపోయింది. మన శంకరవరప్రసాద్ గారుని ఎట్టి పరిస్థి తుల్లో అనిల్ రావి పూడి పండగకు దింపడం ఖాయం. భర్త మహాశయులకు విజ్ఞప్తి సైతం కాంపిటీషన్‌కు సై అంటోంది. డబ్బింగ్ బొమ్మలు జన నాయకుడు, పరాశ క్తికి సంబంధించిన తెలుగు బయ్యర్లు త్వరలో ఫైనల్ కాబోతున్నారు.

కానీ ఉన్నట్టుండి దీపావళి తర్వాత హఠాత్తుగా సైలెంట్ అయిపోవడం పలు అనుమానాలు రేకెత్తిస్తోంది. ఎందుకంటే అనగనగా ఒక రాజు నుంచి ఇప్పటిదాకా ఒక్క లిరికల్ సాంగ్ రిలీజ్ కాలేదు. మిక్కీ జె మేయర్ పాటలైతే ఇచ్చాడు కానీ ఎందుకో ఆలస్యం చేస్తున్నారు. ఇన్ సైడ్ టాక్ అయితే మరోలా ఉంది. షూటింగ్ ఇంకో ముప్పై రోజుల దాకా ఉంద ట. ఇది నిజమైతే వర్క్ చాలా టైట్ అయిపో తుంది. లేనిపోని ఒత్తిడితో సతమతమవ్వాల్సి ఉంటుంది. కానీ నిర్మాత నాగవంశీ ఈ మధ్య అందుబాటులోకి రావడం లేదు. విజయ్ జన నాయకుడు హక్కులు కొంటారని వార్తలు వస్తు న్న నేపథ్యంలో ఏదైనా అడుగుదామంటే దొరికే ఛాన్స్ లేదు. మాస్ జాతర రిజల్ట్ తర్వాత బొత్తిగా దర్శనం లేదు. అఖండ 2 ప్రాద్యాన



# క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం..జిల్లా కలెక్టర్



ఖమ్మం, వుదయం ప్రతినిధి నవంబర్– 25 కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమం అక్టోబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని కలెక్టర్ తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని కలెక్టర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోను ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ నెల 28 న (శుక్రవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు, బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట ద్వారా పొందొచ్చనారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ



గద్వాల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తా ఏ జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రోజు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహిళలకు అలంపూర్ నియోజకవర్గ ఆడపడుచులకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల కొత్వాల్ రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జోగులంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నరసింహ రావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వడ్డీ రహిత రుణాలు మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమేనని తద్వారా స్వయం సహాయక సంఘాలు మరింత బలపడతాయని అన్నారు. నావంతు బాధ్యతగా మహిళా సంఘాలకు అండగా ఉంటానని, వారి ఎదుగుదలే నా లక్ష్యమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం మహిళల స్వయం ప్రోత్సాహానికి మంచి మద్దతుగా నిలుస్తుందని ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ గా మహమ్మద్ అలీ బాధ్యతలు



వెల్దండ నవంబర్ 25 (వు దయం ప్రతినిధి) మండల డిప్యూటీ తహసీల్దార్ గా మహమ్మద్ అలీ మంగళవారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ పనిచేసిన కిరణ్ కుమార్ కలెక్టరేట్లకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో తాడూరు మండలంలో రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్గా పనిచేస్తూ బదిలీపై వెల్దండకు రావడంతో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మహమ్మద్ అలీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సహకారంతో విధులు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు ఉప తాసిల్దార్ మహమ్మద్ అలీ కి పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# వడ్డీలేని రుణాల చెక్కులు అందజేసిన

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వర్ధన్నపేట నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):మున్సిపాలిటీలోనీ ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయఆవరణలోపర్వతగిరి,వర్ధన్నపేట, ఐనవోలు మరియు హాసన్ పర్తి మండలాలకు చెందిన మహిళ సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీలేని రుణాల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, తహశీల్దార్ విజయ్ కుమార్ , ఎంపీడీవో వెంకటరమణ,అధికారులు,మహిళ సంఘం సభ్యులు,నియోజకవర్గ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మహిళా మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ సాయికుమార్, మండల నాయకులు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంగాల నాగేశ్వరరావు కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి



మధిర, నవంబర్24(వుదయం ప్రతినిధి) మధిర సర్కిల్ కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వంగాల నాగేశ్వర రావుకు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. మంగళవారం మధిర రూరల్ సీఐ డి మధు ఆయనను అభినందించారు. ఈయనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించడంతో మధిర విధుల నుండి రిలీవ య్యారు.త్వరలోనే భద్రాద్రి జిల్లాలో రిపోర్టు చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈయనను మధిర పట్టణ రూరల్ సర్కిల్ పరిధిలోని సహచర సిబ్బంది అధికారులు అభినందించారు.

# టీఎస్ యూటీఎఫ్ తాండూరు కమిటీ ఎన్నిక



బెల్లంపల్లి, నవంబర్25 (వుదయం ప్రతినిధి)టీఎస్ యూటీఎఫ్ తాండూరు కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీఎస్ యూటీఎఫ్ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో. అధ్యక్షుడిగా: బి. దేవదాసు, ప్రధాన కార్యదర్శిగా జి. సంపత్, మహిళ కమిటీ కన్వీనర్ మనీషా, కో కన్వీనర్ ఎన్ స్వప్న, ఉపాధ్యక్షులు నరేష్ బాబు, నాగ చంద్రిక,కోశాధికారి ఖగపతి, కార్యదర్శిలు జె అశోక్, సి ఎచ్ రాజేష్, ఎస్ కళావతి, బి రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ శ్రీనివాస్, సభ్యులు మానిక్ రావు, ఎఫ్ డబ్ల్యు, ఎఫ్ కన్వీనర్ ఎం చంద్రశేఖర్, క్రీడా కమిటీ కన్వీనర్ శిరీష్ కుమార్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ బి రామకృష్ణ, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ ఎం లింగయ్య, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ డి పద్మ, ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మోడల్ స్కూల్ టీచర్లకు వేతనాలను చెల్లించాలని వారు కోరారు.

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి):మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూ0అశోక్ అన్నారు మంగళవారం మహాదేవపూర్ మండలంలోని బేగ్లూరు గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ, భారీపరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగ్లూరు గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు పోలు మొండయ్య, నాయకులు ఆకుల రాజయ్య,బుర్రి శివరాజ్, చల్లూరి సాధనందం చారి, దోమల రాజేష్ చిప్ప జయంత్, ఆకుల శ్రీనివాస్, గయా సంతోష్, పేర్ని గట్టు స్వామి, ముత్యాల మల్లగౌడ్, చల్ల రమేష్ రెడ్డితో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాగంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎలగందుల రాజు



ఖానాపురం, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజును కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు కాబట్టి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యద్ద జగన్మోహన్ రెడ్డి సలహా సూచన మేరకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా మండల యూత్ అధ్యక్షుడిని డిక్లర్ చేసి గ్రామస్తుల సంతకాలతో కూడిన తీర్మాన పత్రాన్ని గ్రామ పార్టీ నుంచి మండల పార్టీకి మండల పార్టీ నుంచి నుంచి ఎమ్మెల్యేకు పంపిస్తున్నట్లు తెలుపుతూ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలతోపాటు అనుబంధ పార్టీల సలహా సూచన మేరకు సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గ ఎమ్మెల్యే మండల పార్టీ నాయకుల సలహా సూచన మేరకు నిర్ణయం తీసుకునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, నాయకులు వద్దే మల్లయ్య, బొల్లబోయిన రాజు, ఏపూరి సంపత్, మొగిలి నాగరాజు, బొమ్మెరబోయిన నరసయ్య, బొమ్మెరబోయిన మహేష్, ప్రవీణ్, సీతారాములు, ఎలగందుల దేవేందర్, కుందనపల్లి జానయ్య, వాంకుడోతు వెంకటేష్, భాస్కర్, గొడిశాల మొగిలి, వరంగటి బిక్షపతి, వరంగటి కుమారస్వామి, మోరె సాంబయ్య, ముస్కు రెడ్డి, రాసూరి పరమేష్, మాసాని కిట్టులు, చిట్టి సాయిలు, బెల్లం మల్లయ్య, జోలం రమేష్, ఏనుగుల స్వామి, మామిడాల ప్రసాద్.

# బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రావు పెద్దవంగర, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి):రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలొచ్చిన కేసీఆరే ముఖ్యమంత్రి అని, సర్వేలన్ని బీఆర్ఎస్ వైపే అనుకూలంగా ఉన్నాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన మండల కేంద్రంలో మంగళవారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి స్థానిక సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ తో కలిసి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలోని రైతులకు యూరియా కొరత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతూన్నారని ఆరోపించారు. బోగస్ హామీలతో ప్రజలు మోసపోయారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇంచార్జి రంగు కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు, నాయకులు సమ్మయ్య, సుధాకర్, రఘు, జ్ఞానేశ్వర్ చారి, విజయ శ్రీనివాస్, వెంకన్న, పటేల్, రాజేందర్, షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటే



జన్నారం, నవంబర్ 25(వుదయం విలేకరి) బీసీలను మోసగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటేనని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో బీసీలు మెజారిటీ ప్రజలు ఉన్నప్పటికీ వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనగతొక్కుతూనే ఉందని మండిపడ్డారు.కామారెడ్డి సభ సాక్షిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం సర్పంచ్ ఎలక్షన్లలో బీసీలకు రిజర్వేషన్లపై మొండి చేయి చూపిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.చట్ట సభలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి పలు పార్టీల నాయకుల మద్దతుతో బీసీలకు రిజర్వేషన్లు సాధ్యమయ్యే విధంగా ప్రయత్నించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యం..

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ 25 నవంబర్ (వుదయం ప్రతినిధి)పేదల సంక్షేమానికే పెద్దపీట వేస్తూ, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన అల్లిపూర్ గ్రామంలోని 40 డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, లాటరీ పద్ధతిలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి గృహ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండకూడదనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబం స్వంతింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్షేమపాలన వేగంగా అమలవుతోందని అన్నారు. గౌరవంతో జీవించే అవకాశాన్ని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ, డబుల్ బెడ్రూం ఇళ్ల ద్వారా పేదల జీవితాల్లో స్థిరత్వం, భద్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతోనే పారదర్శకంగా లాటరీ విధానం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసమే తమ బలం అని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెడతామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గోనెల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆర్డీవో నవీన్, తహసీల్దార్ బి.శ్రీనివాసులు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాల్గొన్నారు.


# మహిళల అభ్యున్నతికి ఆర్థిక సాధికారత



దర్మపురి నవంబర్ 25(వుదయం ప్రతినిధి):మహిళల అభ్యున్నతికి ఆర్థిక సాధికా రత ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అడ్లూరి.లక్ష్మణ్అన్నారు. మంగళవారం పెగడపెల్లి మండలంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని ఋణాలను, కళ్యాణ లక్ష్మీ చెక్కులని, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను మహిళలు ఆర్థికంగా, అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు.స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పథకం ప్రారంభించి అందిస్తున్న చీరల రంగు,డిజైన్లు చాలా బాగున్నాయని మహిళలు తెలపడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కున్న అర్హులైన లబ్ధిదారు లకు వారికి నేరుగా 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 10853 ఇండ్లు మంజూరు అయ్యాయని కొంతమంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహ ప్రవేశ కార్యక్రమాలకు మమ్మల్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న, ఆన్లైన్లో దర ఖాస్తు,నేరుగా మంత్రి కి గాని, జిల్లా కలెక్టర్ కు గానీ దరఖాస్తులు ఇచ్చి నవారికి అర్హులైన వారిని ఎంపిక చేసి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబి య్యం అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలని, మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి సంకల్పించారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అనేక రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అనగా మహాలక్ష్మి పథకం, ఉచిత కరెంటు 200 యూనిట్ల వరకు, 500/– రూపాయలకు సిలిండర్, రేషన్ కార్డులు, 6 కిలోల సన్న బియ్యం వంటి అనేక కార్యక్ర మాలు అమలు చేస్తున్నామని తెలిపారు.మీ మద్దతుతో మా ప్రజా ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామని తెలి పారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాల పంపిణీ గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో తుపాను

హిందూ మహాసముద్రంలో ఒకేసారి మూడు కీలక వాతావరణ వ్యవస్థలు బలపడటంతో తమిళనాడుపై తుపాను గండం పొంచి ఉంది. రానున్న 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసీ) హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేసింది. ఆర్ఎంసీ డైరెక్టర్ ఏ. ఆముద మీడియాకు వివరాలు వెల్లడించారు. హిందూ మహాసముద్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో మూడు ఆవర్తనాలు క్రియాశీలకంగా ఉన్నాయని తెలిపారు. అండమాన్ సముద్రంలో ఆదివారం ఏర్పడిన తీవ్ర వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మలేషియా, మలక్కా జలసంధి సమీపంలో కేంద్రీకృతమై ఉందని చెప్పారు. ఇది రాబోయే 24 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా, ఆ తర్వాత 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని అంచనా వేశారు. మరోవైపు కన్యాకుమారి ప్రాంతంలో కొనసాగుతున్న అల్పపీడన ద్రోణి ప్రభావంతో రేపు (నవంబర్ 25) కన్యాకుమారి సముద్రం, నైరుతి శ్రీలంక జలాల్లో కొత్త అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. అరేబియా సముద్రంలోని మూడో ఆవర్తనం కూడా స్థిరంగా ఉందని, ఈ మూడు వ్యవస్థలు ఒకదానిపై ఒకటి ప్రభావం చూపే అవకాశం ఉందని ఆమె వివరించారు. ఈశాన్య రుతుపవనాలు తీవ్రం కావడంతో గత 24 గంటలుగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే నాలుగు ప్రాంతాల్లో అతి భారీ వర్షపాతం, 15 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.



రాబోయే రోజుల్లో తెన్కాశి, తిరునల్వేలి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. నవంబర్ 29 వరకు కన్యాకుమారి, తూత్తుకుడి, తంజావూరు, తిరువారూర్, నాగపట్నం సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక సూచనలు పాటించాలని అధికారులు కోరారు. కాగా, కొన్ని ప్రైవేటు వాతావరణ సంస్థల అంచనాల ప్రకారం... తుపాను ప్రభావం ఏపీ దక్షిణ కోస్తాపై తీవ్ర స్థాయిలో ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ తుపాను ప్రభావం శనివారం నుంచి ఏపీ కోస్తా జిల్లాలపై ఉంటుందని అంచనా.

# సిద్ధూ వర్సెస్ డీకే.. మధ్యలో మరో నేత!

కన్నడనాట సీఎం సీటు కోసం సిగపట్లు కొనసాగుతున్నాయి. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య కుర్చీలాటకు ఇప్పుడప్పుడే ముగింపు ఉండేట్టు కనబడడం లేదు. అంతా హైకమాండ్ చూసుకుంటుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కంటితుడుపు ప్రకటన చేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో అసలు సమస్యే లేదన్నట్టుగా ఆయన మాట్లాడారు. మీడియా అనవసరంగా లేని విషయాన్ని ప్రచారం చేస్తోందని నిష్టూరమాడారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేసులో తాను ఉన్నానంటూ మరో నాయకుడు తెరపైకి వచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ 20 నాటికి రెండున్నరేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మార్పు ప్రచారం ఊపందుకుంది. దీన్నే కొంత మంది 'నవంబర్ విప్లవం'గా వర్ణిస్తున్నారు. 2023లో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అధికార మార్పిడి ఒప్పందం కుదిరిందని.. దాని ప్రకారం ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉండేందుకు అంగీకరించినట్టు చాలా రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. నవంబర్ 20 నాటికి సిద్ధరామయ్య పదవీకాలం రెండున్నరేళ్లు పూర్తయినందున, ఆయన స్థానంలో డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం జోరందుకుంది. దీంతో కన్నడ రాజకీయాల్లో కొద్దిరోజులుగా హీట్ పెరిగింది.

**ముఖ్యమంత్రి రేసులో ఉన్నా**


సిద్ధరామయ్య, శివకుమార్ మధ్యలోకి తాజాగా హోంమంత్రి జి. పరమేశ్వర కూడా వచ్చారు. నాయకత్వ మార్పిడి అనివార్యమైతే తాను కూడా రేసులో ఉంటానని ప్రకటించారు. ముఖ్యమంత్రి మార్పిడిపై కాంగ్రెస్ హైకమాండ్ నుంచి ఎవరూ ఇప్పటివరకు మాట్లాడలేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ శాసనసభా పక్షంలోనూ దీనిపై చర్చించలేదని



వెల్లడిచారు. కాగా, పీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి పదవి చేపట్టే అవకాశం కాంగ్రెస్ పార్టీలో ఉందని బెంగళూరులో మీడియా ప్రతినిధులతో అన్నారు. అయితే కొన్ని పరిస్థితుల్లో మాత్రమే దీనికి మినహాయింపు ఉందని ముక్తాయించారు. ముఖ్యమంత్రి రేసులో ఉన్నారా అని పరమేశ్వరను విలేకరులు ప్రశ్నించగా.. "నేను ఎప్పుడూ పోటీలోనే ఉంటాను.. అది పెద్ద సమస్య కాదు. నేను 2013లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. అదంతా నా ఒక్కడి ఘనత అని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఆ ఎన్నికల్లో నేను ఓడిపోయాను. ఒకవేళ నేను గెలిచివుంటే ఏం జరిగివుండేదో నాకు తెలియద"ని బదులిచ్చారు. ముఖ్యమంత్రిని మార్చాలని హైకమాండ్ అనుకుంటే.. మీ పేరును పరిగణనలోకి తీసుకోమ్మని కోరతారా అని అడగ్గా.. "ఆ పరిస్థితి రానివ్వండి అప్పుడు చూద్దాం, అలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు" అని పరమేశ్వర అన్నారు. దళితుడిని సీఎం చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.


# రూ.5వేల కోట్లు చెల్లించండి.. సందేసర సోదరులకు సుప్రీం ఆదేశాలు!

**న్యూఢిల్లీ:** గుజరాత్ వ్యాపారవేత్తలు సందేసర సోదరుల ఆర్థిక కుంబకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పలు బ్యాంకుల వద్ద రుణాల ఎగవేతకు పాల్పడిన సందేసర సోదరులు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు అంగీకరించారు. వారి విజ్ఞప్తికి సుప్రీం కోర్టు అంగీకరించింది. డిసెంబర్ 17లోపు ఆ మొత్తాన్ని చెల్లిస్తే వారిపై నమోదైన అన్నీ క్రిమినల్ కేసులపై విచారణ నిలిపివేస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. నితిన్ సందేసర, చేతన్ సందేసర,దీప్తి సందేసర ఇతర కుటుంబ సభ్యులు స్టెర్లింగ్ బయోటెక్ లిమిటెడ్ అనే కంపెనీని ప్రమోట్ చేశారు. ఈ సంస్థ భారత్‌తో పాటు, విదేశీ బ్యాంకుల్లో విదేశీ శాఖల నుంచి రూ. 13వేల కోట్లుకు (అంచనా)పైగా రుణాలు తీసుకున్నారు. ఆ రుణాలను డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు మళ్లించి, బ్యాంకులకు నష్టం కలిగించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ కేసు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%ాచీదీ%) స్కామ్ కంటే పెద్దదిగా భావించబడుతోంది. పీఎన్‌బీ స్కామ్ (నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ) సుమారు రూ. 13,500 కోట్లుకాగా.. సందేసరా బ్రదర్స్ స్కామ్ రూ. 14,000 కోట్లకు పైగా ఉంది. ఇది భారత బ్యాంకింగ్ రంగంలోనే అతిపెద్ద మోసాలలో ఒకటిగా పరిగణలో ఉంది. స్టెర్లింగ్ బయోటెక్ సంస్థపై పదుల సంఖ్యలో ఆర్థిక నేరానికి పాల్పడ్డారనే కేసులు నమోదయ్యాయి. వాటిపై సుప్రీం కోర్టులో సుదీర్ఘంగా విచారణ జరుగుతూ వస్తోంది.



ఈక్రమంలో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల్ని తిరిగి చెల్లిస్తామని సందేసర సోదరులు ముందుకు వచ్చారు. ఇదే అంశంపై జరిగిన విచారణలో సందేసర సోదరుల విజ్ఞప్తికి సుప్రీం కోర్టు సమ్మతి తెలిపింది. డిసెంబర్ 17 లోగా వారు రుణదాత బ్యాంకులకు రూ.5,100 కోట్ల వన్ టైమ్ సెటిల్‌మెంట్ చెల్లించాలనే షరతు విధించింది. ఈ సందర్భంగా సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. నితిన్ సందేసర,చేతన్ సందేసర సహా నిందితులపై సీబీఐ,ఈడీ,పీఎంఎల్ఏ కింద దాఖలు చేసిన అన్ని కేసులను సెటిల్‌మెంట్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత క్రిమినల్ విచారణ నిలిపివేస్తామని ఉత్తర్వులో పేర్కొంది. ఆ ఉత్తర్వులో, ప్రజాధనాన్ని తిరిగి పొందడం ప్రాథమిక లక్ష్యం అని బెంచ్ నొక్కి చెప్పింది. మోసం చేసిన మొత్తాన్ని తిరిగి ఇస్తే నేరారోపణలను పొడిగించడం వల్ల ప్రయోజనం ఉండదని పేర్కొంది.

## సీజేఐ ప్రమాణస్వీకారానికి రాహుల్‌గాంధీ రాకపోవడం సిగ్గుచేటు



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ భారత నూతన ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకాకపోవడం సిగ్గుచేటని బీజేపీ మండిపడింది. ముఖ్యమైన కార్యక్రమాలకు డుమ్మా కొట్టడం ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించింది. సీజేఐ ప్రమాణస్వీకారానికి ప్రభుత్వం నుంచి అందరు ప్రముఖులు హాజరయ్యారని, కానీ ప్రతిపక్ష నుంచి రాహుల్‌గాంధీగానీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేగానీ రాకపోవడం సిగ్గుచేటని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఇంతటి కీలకమైన కార్యక్రమానికి డుమ్మాకొట్టడం ద్వారా ప్రజాస్వామ్య సంప్రదాయాలను మళ్లీమళ్లీ అగౌరవపరిచే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారో, సీజేఐ ప్రమాణస్వీకారానికి ఎందుకు డుమ్మా కొట్టారో అనే సంగతి ఎవ్వరికీ తెలియదని బీజేపీ అధికార ప్రతినిధి అమిత్ మాళవీయ విమర్శించారు. కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అంతర్గత కలహాలు విపరీతమవుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఏమీ చేయలేకపోతోందని ఆరోపించారు.

## భారత్‌కు రష్యా బంపరాఫర్



**న్యూఢిల్లీ:** భారత్‌కు రష్యా బంపరాఫర్ ప్రకటించింది. రోస్‌నెఫ్ట్, లుకోయిల్ వంటి ప్రధాన రష్యన్ చమురు సంస్థలపై అమెరికా గత వారం ఆంక్షలు విధించడంతో, రష్యా తన ముడి చమురును రెండేళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ ధరలకు భారత్‌కు అందించేందుకు సిద్ధమైంది. భారత రిఫైనర్లకు యురల్స్ ధర డెలివరీ ప్రాతిపదికన డేటెడ్ బ్రెంట్‌తో పోలిస్తే బ్యారెల్‌పై ఏడుడాలర్ల వరకు తగ్గించింది. ఈ ఆఫర్ డిసెంబర్‌లో లోడ్ అయ్యే, జనవరిలో భారత్‌కు చేరే కార్గోలపై వర్తించనుంది. అమెరికా ఆంక్షలకు ముందు యురల్స్ బ్యారెల్‌కు మూడు డాలర్ల వరకు డిస్కౌంట్ ఇచ్చింది.

రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు అమలులోకి వచ్చిన తర్వాత భారత రిఫైనర్లు రష్యన్ చమురు ఆర్డర్లు తగ్గించాయి. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత భారత్ చౌకైన చమురును విస్తృతంగా దిగుమతి చేసుకుంది. కానీ ఆంక్షల కారణంగా దిగుమతి నిలిపివేసింది.

అమెరికా ఆంక్షలు రష్యా చమురు వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో రష్యా ప్రధాన చమురు ఉరల్స్‌ను డెలివరీ ఆధారంగా బ్రెంట్ ముడి చమురు కంటే బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపుతో భారత రిఫైనరీలకు అందించేందుకు రష్యా సిద్ధమైంది. ఆంక్షలు లేనప్పుడు ఈ తగ్గింపు మూడు డాలర్లుగా ఉండగా, ఇప్పుడు రెండింతలు అయింది. తాజా తగ్గింపు ధరతో వచ్చే చమురు డిసెంబర్ నెలలో లోడ్ అయి జనవరిలో భారత్‌కు చేరే అవకాశం ఉంది.

రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌తో పాటు గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్‌నెఫ్టెగాస్‌పై కూడా అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో భారత రిఫైనర్లు మధ్యప్రాచ్యం సహా ఇతర ప్రాంతాల నుండి ఎక్కువ ముడి చమురును కొనుగోలు చేస్తున్నారు. రష్యా చమురు ధరలు తగ్గడం భారత్‌కు తాత్కాలిక లాభం కలిగించవచ్చు. కానీ ఆంక్షల కారణంగా సరఫరా స్థిరత్వం అనిశ్చితంగా మారింది. రిఫైనర్లు తక్కువ ధరల ఆకర్షణతో రష్యన్ చమురును కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్నా, దీర్ఘకాలంలో అమెరికా ఆంక్షలు వాణిజ్యాన్ని మరింత క్లిష్టం చేయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత నుంచి తక్కువ ధరల కారణంగా రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. నవంబర్ 21 నుంచి అమెరికా ఆంక్షలు అమల్లోకి రావడంతో భారతీయ రిఫైనరీలు రష్యా చమురు ఆర్డర్లను కొంతకాలం నిలిపివేశాయి. ఈ వారంలో ఉరల్స్ చమురు ధర భారీగా తగ్గడంతో భారత రిఫైనరీలు తిరిగి కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపాయి. ఆంక్షలు లేని సంస్థల నుంచి చమురు కొనుగోలుకు సిద్ధమయ్యాయి.

## 'సర్' సర్వేకు వచ్చే ఎన్నికల అధికారులను బంధించండి..

## కాంగ్రెస్ మంత్రి వివాదస్పద వ్యాఖ్యలు




కాంగ్రెస్ మంత్రి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కోసం వచ్చే ఎన్నికల అధికారులను నిర్బంధించాలని అన్నారు. దీనిపై బీజేపీ స్పందించింది. ఆ మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఓటరు జాబితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం (ఈసీ) అమలు చేస్తున్నది. అయితే ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. కాగా, జార?ండ్‌కు చెందిన కాంగ్రెస్ మంత్రి ఇర్ఫాన్ అన్సారీ ఒక సభలో వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం (సర్)లో భాగంగా ఎన్నికల అధికారులు ఇళ్లకు వచ్చినప్పుడు వారిని బంధించాలని ప్రజలను కోరారు. 'ప్రతి ఒక్కరూ 'సర్'కు వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలి. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడానికి వస్తున్నారు. బీఎల్‌వో మీ ఇంటికి వస్తే వారిని లోపల నిర్బంధించండి. నేను వచ్చిన తర్వాతే విడుదల చేయండి' అని అన్నారు. మరోవైపు జార?ండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యలు బాధ్యతారహితమైనవని విమర్శించింది. మంత్రి అన్సారీపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.